జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 217 | హైదరాబాద్, మే 29 ఆదివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



# కిం కర్తవ్యం.. కేసీఆర్ వ్యూహాలు..!

హైదరాబాద్, మే 28, (ప్రజాపాలన ప్రతినిధి) : మరో రెండు మూడు నెలలు ఆగండి, మీకో సంచలన వార్త చెపుతా .. గురువారం బెంగుళూరు వెళ్లి మాజీ ప్రధాని దేవెగౌడ, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామితో భేటీ అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన మరో సంచలన ప్రకటన ఇది. ఇంతకీ ఆయన ఏమన్నారంటే, "జాతీయస్థాయిలో మార్పు రాబోతోంది.. దాన్ని ఎవరూ ఆపలేరు. రెండు మూడు నెలల తర్వాత మీకు సంచలన వార్త అందుతుంది'' అని మీడియాకు చెప్పారు. అయితే ఆ సంచలన ప్రకటన ఏమిటో, ఆయన మనసులో ఏముందో మాత్రం ఆయన బయట పెట్టలేదు. కానీ, ఆయన బెంగుళూరు నుంచి హైదరాబాద్ బయలుదేరిన తర్వాత, కుమార స్వామి అసలు గుట్టు విప్పేశారు. అదేమంటే, వడ్ల గినజలో బియ్యపు గింజ...కేసీఆర్ చాలా కాలంగా చెపుతున్న ప్రాంతీయ పార్టీల కూటమి ఏర్పాటు ముచ్చటే, ఆ 'సంచలన' వార్తని కుమార స్వామి చెప్పారు. "ప్రాంతీయ పార్టీలన్నీ విబేధాలను పక్కనపెట్టి జాతీయ ప్రయోజనాల రీత్యా ఏకతాటిపైకి వచ్చేస్తాయి, కేసీఆర్ చొరవతో భారత భవిష్యత్తుకు పునాదులు వేస్తాయి" అని కుమార స్వామి చెప్పు కొచ్చారు. అందుకు ఆయన ముహూర్తం కూడా ఖరారు చేశారు. దేశమంతా విజయదశమి జరుపుకొనే రోజుల్లోనే విజయవంతమయ్యే సంచలన ప్రకటన రానుందని కుమారస్వామి అన్నారు. అయితే ఇదేమన్నా కొత్త ప్రకటనా అంటే కాదు, 2018 అసెంబ్లీ ఎన్నికలకు ముందు నుంచి కేసీఆర్ ఇదే చెపుతున్నారు. అంతే కాదు, అయన తాను స్వయంగా చెప్పిన ఫ్రంట్ ఏర్పాటును ఆయనే, ఫ్రంటూ లేదు టెంటు లేదంటూ ఖండించారు. నిజానికి, జాతీయ రాజకీయాల్లో కీలక భూమిక గురించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కూడా స్పష్టత లేదని, అయన ప్రకటనలే సూచిస్తున్నాయి. అదలా ఉంటే గత ఐదారు నెలలుగా జాతీయ రాజకీయాల పై దృష్టి కేంద్రీకరించైనా కేసీఆర్ , దేశవ్యాప్త రాజకీయ యాత్రలు చేస్తున్నారు, అయితే, ఎందుకనో గానీ, ఆయన ఎక్కడికి వెళ్ళినా, ఏమి చేసినా, ఏదో ఒక అపశకునం అనాలో ఇంకేమనాలో కానీ ,అనుకున్న యాత్ర అనుకున్నట్లు సాగడం లేదు. గత వారం ఢిల్లీ వెళ్ళిన సమయంలో ఆయన అక్కడినుంచి అటే పంజాబ్, ఢిల్లీ, కర్ణాటక మీదుగా మహారాష్ట్రలోని రాలేగావ్ సిద్ధి, షిర్డీ వెళ్లి అన్నా హజారే, షిర్డీ సాయిబాబాలను దర్శించుకుని, 28 తేదీకి గానీ హైదరాబాద్ తిరిగి రారని అన్నారు. కానీ, ఈ యాత్రలో, ఒకటికి రెండు బ్రేకులు పడ్డాయి. ఢిల్లీ టూర్‌కు సంబంధించి ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 25 వరకు కేసీఆర్ ఢిల్లీలోనే ఉండాల్సింది. అటు తర్వాత బెంగళూరు, రాలేగావ్ సిద్ధి, షిర్డీ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. (మిగతా 3లో..)

# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ని ఆదరించండి





ములుగు, మే 28, (ప్రజాపాలన ప్రతినిధి) :ములుగు మండలం లోని బండారు పల్లి గ్రామములో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు డిక్లరేషన్ రచ్చ బండ కార్యక్రమం ముఖ్య అతిథిగా హాజరైయ్యారు కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీనీ ఆదరించండి అని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో రైతులకు కెసిఆర్ చేసింది ఏమి లేదని, ఎన్నికల సమయంలో ఏక కాలంలో రైతు రుణమాఫీ చేస్తా అని, పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇస్తా అని, రైతులకు ఎరువులు మరియు విత్తనాలు ఉచితంగా ఇస్తానని దొంగ హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కెసిఆర్ గారు వరి వేస్తే ఉరి అనే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందని, రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన ఎవుసం బాగుపడ్డ చరిత్ర లేదని, ముఖ్య మంత్రి కెసిఆర్ మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు.. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి రవళి రెడ్డి..కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా,సహకార సంఘం మాజీ చైర్మన్ కునురు అశోక్ గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు..గ్రామ కమిటీ అధ్యక్షులు నెల్లుట్ల రాజన్న,మాజీ సర్పంచ్ కక్కెర్ల అశోక్, సర్పంచ్ఎండీ అహ్మద్ పాషా,గన్నేర్ల భాస్కర్..యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వంశీ కృష్ణ,మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ ఆజ్జు నాగి రెడ్డి, రాం చంద్రు,బుషి గొండ రామస్వామి,నీలం సమ్మయ్య ,సొక్కయ్య, బొత్తు దుర్గయ్య,కిరణ్, పెండెల భిక్ష పతి,యూత్ కాంగ్రెస్ నాయకులు కిషోర్, మురళి,.రాజు, వినయ్,రాజు,శివ,ప్రశాంత్, అనీల్,శ్రీను, పాల్గొన్నారు.

**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తాం**

కరీంనగర్ రూరల్ మండలం గోపాల్ పూర్ లో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో రైతు రచ్చబండ (మిగతా 3లో..)

# ప్రధాని మోదీ డ్రోన్లకు డ్రాగన్ ఆక్రమణ కనిపించదు : కాంగ్రెస్



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ చేసిన డ్రోన్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఘాటుగా స్పందించింది. మోదీ ఆయన ఉపయోగించే డ్రోన్లు దేశ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కనిపించవని ఎద్దేవా చేసింది. డ్రోన్ల సాయంతో దేశవ్యాప్తంగా జరిగే అభివృద్ధి పనులను తాను తనిఖీ చేస్తుంటానని మోదీ శుక్రవారం ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. మోదీ వ్యాఖ్యలను కాంగ్రెస్ తప్పుపడుతూ కేంద్ర ప్రభుత్వ తీరును ఆక్షేపించింది. కొవిడ్ సమయంలో ప్రజల మరణాలు, ఆకలి కేకలు, మృతదేహాల సామూహిక ఖననం వంటి దృశ్యాలు ప్రధాని డ్రోన్ చూడలేకపోయిందని పేర్కొంది. బీజేపీ అజెండాకు ఏది ఉపయోగపడుతుందో వాటినే ప్రధాని మోదీ డ్రోన్లు పసిగడతాయని కాంగ్రెస్ ప్రతినిధి సునీల్ అహిరె ట్వీట్ చేశారు. చైనా ఆక్రమణను మోదీ డ్రోన్లు ఉద్దేశపూర్వకంగానే చూసీచూడనట్టు వదిలేశాయని అన్నారు. ప్రధాని డ్రోన్‌లు భారత భూభాగాన్ని చైనా ఆక్రమించడం, చైనా బ్రిడ్జిలు, అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా గ్రామాలు, 20 మంది భారత సైనికుల మరణాన్ని చూడలేకపోయాయని పేర్కొన్నారు. కాగా, భారత్ డ్రోన్ మహోత్సవ్‌లో ప్రధాని మాట్లాడుతూ వ్యవసాయం, రక్షణ, విపత్తు నిర్వహణ, క్రీడలు వంటి కీలక రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరగాలని ఆకాంక్షించారు. భారత్‌లో డ్రోన్ పరిశ్రమ ఉపాధి రంగంగా ఎదుగుతున్నదని చెప్పారు.

# చౌటుప్పల్ లో పల్లెప్రగతి సమావేశం బహిష్కరణ

చౌటుప్పల్, మే 28, (ప్రజాపాలన ప్రతినిధి) : బిల్లులు చెల్లిస్తేనే పాల్గొంటామన్న అధికారపార్టీ సర్పంచులు యాదాద్రి భువనగిరి జిల్లా: చౌటుప్పల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఐదో విడత పల్లె ప్రగతి సమావేశాన్ని బాయ్ కాట్ చేశారు సర్పంచులు. అధికార పార్టీ సర్పంచులు సహా అన్ని పార్టీల సర్పంచులు మీటింగ్ ను బహిష్కరించారు. ఇప్పటి వరకు చేసిన పనులకు బిల్లులు చెల్లిస్తేనే పల్లె ప్రగతి కార్యక్రమాన్ని గ్రామాల్లో నిర్వహిస్తామని తేల్చి చెప్పారు. ఇప్పటికే చేసిన పనులకు అప్పులు చేసి నానా ఇబ్బందులు పడుతున్నామన్నారు. అప్పులు తీర్చలేక కొంత మంది సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు చెప్పిందల్లా చేసుకుంటూ పోతే.. తమ పరిస్థితి కూడా అదే అవుతుందన్నారు. మునుగోడులో ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే ఉన్నందున తమకు నిధులు మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు అధికార పార్టీ సర్పంచులు.

# రాయదుర్గంలో భారీ అగ్నిప్రమాదం



హైదరాబాద్, మే 28, (ప్రజాపాలన ప్రతినిధి) : హైదరాబాద్ లోని రాయదుర్గంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఓ హోటల్ లో భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. హోటల్ రెండో అంతస్తులో మొదలైన మంటలు మూడో అంతస్తులోని సెక్యూరిటీ ఆఫీస్ వరకు వ్యాపించాయి. హోటల్ పరిసర ప్రాంతం మొత్తం దట్టమైన పొగ అలుముకుంది. భయంతో హోటల్ లో ని జనం బయటకు పరుగులు తీశారు. ఘటనా స్థలానికి వచ్చిన నాలుగు ఫైర్ ఇంజిన్లు మంటలను ఆర్పుతున్నాయి. ప్రమాద సమయంలో 20 మంది ఉన్నట్లు సమాచారం. మంటల్లో చిక్కుకున్న వారిని భారీ క్రేన్ల సహాయంతో కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారు అధికారులు. ఇప్పటి వరకు 14 మందిని రక్షించినట్లు పోలీసులు చెప్పారు. ఈ ఘటనలో రాయదుర్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది

# ప్రధాని రాకతో రాష్ట్రంలో కాషాయ శకం ప్రారంభమైంది



హైదరాబాద్, మే 28, (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రధాని మోడీ రాకతో తెలంగాణలో కాషాయ శకం ప్రారంభమైందన్నారు బీజేపీ నేత విజయశాంతి. ఆయన రాకతో తెలంగాణలో కొత్త మార్పు స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. కుటుంబ పాలనలో తెలంగాణ బందీ అయిందని కేసీఆర్ నియంతృత్వ పాలనపై ప్రధాని మోడీ ధ్వజమెత్తారు. రాష్ట్రాభివృద్ధిని ఒక ఫ్యామిలీ అణచివేయాలని చూస్తోందన్నారు. తెలంగాణ ఉద్యమంలో వేలాదిమంది అమరులయ్యారు. ఒక్క ఆశయం కోసం ఎందరో ప్రాణత్యాగాలు చేశారు. (మిగతా 3లో..)




# ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా పోరాటం

హైదరాబాద్, మే 28, (ప్రజాపాలన ప్రతినిధి) : బీజేపీపై సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ మరోసారి విమర్శనాస్త్రాలు సంధించారు. కాషాయ పార్టీ విధానాలు, కమలనాథులు ఆడుతున్న రాజకీయాలను ప్రశ్నించారు. దేశంలో సోషలిజం, లౌకిక వాదం, ప్రజాస్వామ్యాన్ని బీజేపీ నాశనం చేసిందని ఆరోపించారు. ఇప్పటికైనా బీజేపీ సోషలిజాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. లేకుంటే ఈసారి తమ(మిగతా 3లో..)

# మానవ మనుగడను శాసించేది రుతుచక్రం : మంత్రి హరీశ్‌రావు



సిద్దిపేట : మీ నిశ్శబ్దం వీడండి.. బహిరంగంగా చర్చించండి.. రుతుప్రేమ ప్రయోజనాలు వివరించండి.. రుతుప్రేమ లేకపోతే.. జీవనవే లేదు. మానవ మనుగడను శాసించేది రుతుచక్రమే అని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో రుతు ప్రేమ ప్రారంభ కార్యక్రమానికి హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ మేరకు ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణంతో పాటు స్వచ్ఛ సిద్ధిపేట జిల్లాకు పాటు పడదామని దిశానిర్దేశం చేశారు. మీకు ఆరోగ్య వంతమైన, సౌకర్యవంతమైన, శాస్త్రీయమైన రుతుచక్రం పై మీకు అవగాహన కల్పించేందుకు ఈ రుతుప్రేమ కార్యక్రమం చేపట్టామని రాష్ట్ర మంత్రి శ్రీ హరీశ్ రావు చెప్పారు. సిద్ధిపేట జిల్లాలో ఇప్పటికే 3 వేల మందికి రుతుప్రేమ మెన్స్ట్రువల్ కప్పులు అందించినట్లు మంత్రి తెలిపారు. జిల్లాలోని మహిళా పంచాయతీ కార్యదర్శిలు, ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎంలు అలాగే మహిళా గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు పట్టుబడితే.. కానిదేమీ లేదు. రుతుప్రేమ విజయవంతం చేసేందుకు మీరంతా నడుం బిగించాలని మంత్రి పిలుపునిచ్చారు. మొదట మీరు ఉపయోగిస్తే.. మీరే మోటీవేటర్లుగా.. అందరిలో స్ఫూర్తిని నింపిన వారవుతారని మంత్రి పేర్కొన్నారు. త్వరలోనే అన్నీ కస్తూర్బా, రెసిడెన్షియల్ పాఠశాలలలోని విద్యార్థినులకు రుతుప్రేమ కప్పులు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు పాటు పడటంతో పాటుగా మీ ఆరోగ్య రక్షణ చేయాలన్నదే మా ధ్యేయమని మంత్రి చెప్పారు.



# వరుస విదేశీ టూర్లతో రాహుల్

న్యూఢిల్లీ, మే 28, :కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఇప్పుడు ఎక్కడున్నారు? అంటే, కాంగ్రెస్ అధికార ప్రతినిధులు కూడా సమాధానం చెప్పలేని పరిస్థితి గతంలో చూశాం, ఇప్పుడు చూస్తున్నాం, దేశంలో ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్న సమయంలోనూ రాహుల్ గాంధీ, ఉన్నట్లుండి విదేశీ పర్యటనలకు వెళ్లి పోవడం ఇతరుల సంగతి ఎలా ఉన్నా కాంగ్రెస్ అధికార ప్రతినిధులకు కొంత ఇబ్బందికరంగానే ఉందనేది కాదనలేని నిజం. నిజానికి, రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలు చాలావరకు వ్యక్తిగత పర్యటనలే అయినా, రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలకు వెళ్ళిన ప్రతిసారీ, ఆయన ఎక్కడికి వెళ్లారు, ఎందుకు వెళ్ళారు ప్రశ్నలు తలెత్తుతూనే ఉన్నాయి. మీడియా అడిగే ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వలేని ఇబ్బందికర పరిస్థితులను కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు పేస్ చేస్తూనే ఉన్నారు. అది ప్రత్యక్షంగా కనిపిస్తూనే వుంది. మొన్నటికి మొన్న, కాంగ్రెస్ పార్టీ పునర్జీవనానికి సంబంధించి, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్, ప్రిపేర్ చేసిన 'రివైవల్ ప్లాన్' పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ పై పార్టీ సీనియర్ నాయకులతో చర్చలు జరుగతున్న సమయంలో రాహుల్ గాంధీ అర్ధాంతరంగా విదేశీ పర్యటనకు వెళ్ళారు. అలా వెళ్ళిన ఆయన చివరకు, నేపాల్' రాజధాని ఖాట్మండూ నైట్ క్లబ్'లో కనిపించారు. అదికూడా, నేపాల్ లోని చైనా అంబాసడర్' గా అనుమానిస్తున్న చైనా అమ్మాయితో కలిసి కనిపించారు. ఆ వీడియోను, బీజేపీ సోషల్ మీడియా సెల్ వైరల్ చేసింది. అయితే ఆయన మిత్రుని వివాహానికి వెళ్ళారని, అది కూడా తప్పేనా, అని కాంగ్రెస్ రాహుల్ గాంధీ పర్యటనను సమర్ధించుకుంది. అయితే, ఆ మిత్రుడు మయన్మార్ లో నేపాల్ రాయబారిగా పని చేసిన, 'భీమ్ ఉదాస్ కుమార్తె కావడం మరో వావడానికి తెరతీసింది. భారత వ్యతిరేకిగా ముద్రపడిన ఉదాస్ కుమార్తె వివాహానికి రాహుల్ హాజరు కావడం కూడా వివాదంగా మారింది. అలాగే గతంలోనూ కాంగ్రెస్ పార్టీ స్థాపక దినోత్సవానికి ఒక రోజు ముందు రాహుల్ గంది విదేశాలకు వెళ్ళడం, నిన్నమొన్నటి యూపీ, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు అదే విధంగా ఆయన విదేశీ పర్యటనలో ఉండి పోవడం, పార్లమెంట్ సమావేశాలకు ముందు ఏకంగా నెలరోజుల పాటు దేశంలో కనిపించక పోవడం ఇలా అనేక సందర్భాలలో రాహుల్ గాంధీ విదేశీ' పర్యటనలు వివాదస్పదం అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ అవిర్భావ వేడుకల్లో రాహుల్ గాంధీ ఎందుకు పాల్గొనలేదన్న ప్రశ్న ఎదురు కావడంలో ప్రియాంక కూడా కొంత ఇబ్బంది పడ్డారు. సమాధానం చెప్పకుండానే వెళ్లి పోయారు. అప్పట్లో ఆ వీడియో కూడా వైరల్ అయింది. అదలా ఉంటే, రాహుల గాంధీ బ్రిటన్ పర్యటనపై తాజాగా వివాదం చెలరేగుతోంది. లండన్‌కు బయలుదేరే ముందు భారత్ ప్రభుత్వం నుంచి ఆయన 'పొలిటికల్ క్లియరెన్స్' తీసుకోలేదని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. విదేశాల్లో పర్యటన చేసే క్రమంలో ప్రతి పార్లమెంట్ సభ్యుడు తప్పనిసరిగా ప్రభుత్వం నుంచి క్లియరెన్స్ తీసుకోవాల్సి ఉన్నప్పటికీ రాహుల్ గాంధీ మాత్రం అది పొందలేదని చెబుతున్నాయి. దీనిపై స్పందించిన కాంగ్రెస్.. ప్రైవేటు కార్యక్రమాలకు ఆ అవసరం లేదని వాదిస్తోంది. పార్లమెంట్ సభ్యుడు ఎవరైనా ఏదైనా విదేశీ పర్యటన చేసే సమయంలో భారత విదేశీ వ్యవహారాలశాఖ నుంచి పొలిటికల్ క్లియరెన్స్ తీసుకోవాల్సి ఉంటుంది. విదేశాల నుంచి ఎంపీలకు వచ్చే ఆహ్వానం కూడా భారత విదేశాంగశాఖ ద్వారానే రావాలి. విదేశీ కార్యక్రమాల్లో పాల్గొనాలనుకునే వారు అందుకు సంబంధించిన వివరాలతో మూడు వారాల ముందే విదేశాంగశాఖ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. కానీ, రాహుల్ గాంధీ మాత్రం అలా చేయలేదు.' అని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. కొన్ని సందర్భాల్లో ఆహ్వానం నేరుగా అందినట్లయితే.. ఆ విషయాన్ని విదేశాంగ మంత్రిత్వశాఖకు తెలియజేసి పొలిటికల్ క్లియరెన్స్ పొందాలని చెబుతున్నాయి. కాగా, లండన్ పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ పొలిటికల్ క్లియరెన్స్ తీసుకోలేదని మీడియాలో వచ్చిన కథనాలపై స్పందించిన కాంగ్రెస్ పార్టీ.. పార్లమెంట్ సభ్యులకు అటువంటి క్లియరెన్స్ అవసరం లేదని పేర్కొంది. 'అధికారిక బృందం ఐతే తప్ప ప్రధాని నుంచి గానీ, ప్రభుత్వం నుంచి గానీ ఎంపీలు పొలిటికల్ క్లియరెన్స్ తీసుకోవాల్సిన అవసరం లేదు. టీవీ ఛానళ్లకు పీఎంఓ చేసిన వాట్సాప్ మెసేజ్‌లను గుడ్డిగా నమ్మొద్దు' అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణ్‌దీప్ సూర్జేవాలా పేర్కొన్నారు. అయితే, విదేశాంగ శాఖ, విడుదల చేసిన లేఖ, విదేశాంగ శాఖ నుంచి పొలిటికల్ క్లియరెన్స్‌తో పాటుగా, కేంద్ర హోమ్ శాఖ నుంచి ఎఫ్సీఆర్ఏ పర్మిషన్ తప్పని సరని పేర్కొంటోంది. అంతేకాదు, విదేశీ పర్యటనలకు వెళ్ళే లోక్ సభ సభ్యులు, ఎందుకు వెళుతున్నారు, ఎక్కడ ఉంటారు, వంటి పూర్తి వివరాలను లోక్ సభ స్పీకర్ కార్యాలయానికి తెలియ చేయాలని, అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. అంతే కాదు, రాహుల్ గాంధీ ఏ కార్యక్రంలో అయితే పాల్గొన్నారో, అదే కార్యక్రమాలో పాల్గొనేందుకు లండన్ వెళ్ళిన ఆర్'జేడీ రాజ్యసభ సభ్యుడు మనోజ్ ఝా, పొలిటికల్ క్లియరెన్స్'తో సహా అన్ని అనుమతులు తీసుకున్నారని, అధికార వర్గాలు తెలియ చేస్తున్నాయి. అదలా ఉంటే, బ్రిటన్ పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆయాన్ విదేశీ గడ్డపై చేస్తున్న వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. కేంద్ర ప్రభుత్వ విధానాలను విమర్శించడంతో పాటుగా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై వ్యక్తిగత విమర్శలు కూడా చేశారు. దీంతో విదేశీ గడ్డపై భారత్ పరువు తీస్తున్నారని రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు విరుచుకుపడుతున్నారు. మరోవంక రాహుల్ గాంధీ, కేంబ్రిడ్జి యూనివర్సిటీలో చేసిన ప్రసంగంలో, ఇండియన్ ఫారిన్ సర్వీస్ ( ఐఎఫ్ఎస్ ) అధికారులకు' అహంకారం



అధికమని చేసిన వ్యాఖ్యలు వివాదాస్పద మయ్యాయి. ఆ తర్వాత, జమ్మూ కశ్మీర్' భారతదేశంలో అంతర్భాగం కాదని, వాదించే బ్రిటన్ లేబర్ పార్టీ నేత, జెరెమి కార్బ్యన్' తో రాహుల్ గాంధీ ప్రత్యేకంగా సమావేశం కావడంపై కూడావివాదం చెలరేగింది. అయితే కారణం ఏదైనా రాహుల గాంధీ విదేశీ పర్యటనలు వివాదస్పదం కావడం అనేక అనుమానాలకు తావిస్తోంది. కేంద్ర హోం శాఖ సమాచారం ప్రకారం.. 2015 నుంచి 2019 మధ్య రాహుల్ 247సార్లు విదేశాల్లో పర్యటించారు. అంటే రాహుల్ గాంధీ సంవత్సరానికి 65 విదేశీ పర్యటనలు చేస్తున్నారు. ఈ నేపధ్యంలో ఒక ప్రధాన రాజకీయ పార్టీకి చుక్కానిలా నిలిచిన నాయకుడు ఒక సంవత్సరంలో సగటున 65 విదేశీ పర్యటనలు ఎందుకు చేస్తున్నారు, అనేది ఇప్పుడుఒక మిలియన్ డాలర్ల ప్రశ్నగా వినిపిస్తోంది.

## నేను బిక్షాలేసే మనిషిని కాదు... మీరే పది మందికి భిక్ష మిచ్చే స్థాయికి తీసుకొస్తా: తుమ్మల





పాలేరు మే 28 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా రూరల్ మండలం ముత్తగూడెం లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహా ఆవిష్కరిణ కార్యక్రమంలో తుమ్మల హాట్ కామెంట్స్‌మీరు వద్దన్నా మీకు సకల సౌకర్యాలు కల్పించాలనే పాలేరు కి వచ్చి పాలేరు కు పెద్ద పాలేరు గా పనిచేశాకొంత మంది పార్టి కి ద్రోహం చేసారు. వారి సంగతి మీరే ఆలోచించండి. నేను బిక్షాలేసే మనిషిని కాదు మీరే పది మందికి భిక్ష మిచ్చే స్థాయికి తీసుకొస్తా నేను పాలేరు కి రాకముందు నేను వచ్చాక తేడాను గమనించండడెబ్బై సంవత్సరాలుగా చూడని అభివృద్ధి ని మూడు సంవత్సరాల లో చేసి చూపించా. పార్టీలకు అతీతంగా ప్రజల కష్టాలు తీర్చాతన హయాంలో జిల్లా ను ఎంతో అభివృద్ధి చేశా.. పాలేరు తో పాటు జిల్లా ప్రజలకు కూడా తుమ్మల నాగేశ్వరరావు ఏంటో అర్ధం కావాలి. పాలేరు ప్రజలు ఐక్యం గా ఉండి భవిష్యత్ లో మంచిని,ధర్మాన్ని, నీతిని గెలిపించేందుకు కృషి చేయాలి. ఈ కార్యక్రమంలోసాధు రమేష్ రెడ్డి, తమ్మినేని కృష్ణయ్య, బండి జగదీష్,తేజావత్ పంతులు నాయక్, భూక్య రఘు నాయక్, జంగం భాస్కర్,భానోత్ కృష్ణ,పొలురి రమేష్, గునిగంటి సురేష్, మంచన వెంకటేశ్వరరావు, రామ శ్రీను, కొమ్మూరి నరేష్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ శత జయంతి వేళ అరుదైన ఫొటో-ఎన్టీఆర్ తో కేసీఆర్




దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు. ఈ సందర్భంగా తెలుగు నేల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఎన్టీఆర్‌ను స్మరిస్తూ కార్యక్రమాలు సాగుతున్నాయి. ఇందులో భాగంగా టీఆర్ఎస్‌కు చెందిన చాలా మంది నేతలు ఎన్టీఆర్‌కు నివాళి అర్పిస్తున్నారు. ఈ క్రమంలో ఓ ఫొటో సోషల్ మీడియాలో ప్రత్యక్షమైంది. అందులో మాసిన గెడ్డంతో ఎన్టీఆర్ కూర్చుని ఉండగా%ా% ఆయన ముందు కాస్తంత వంగొని ఆయనను అభిమానంతో చూస్తూ కేసీఆర్ నిలబడ్డారు. కేసీఆర్ యువకుడిగా ఉన్న సమయంలో తీసిన ఫొటో ఇది. టీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీశ్ రెడ్డి ట్విట్టర్ హ్యాండిల్ మీద ఈ ఫొటో కనిపించింది. నిజంగానే ఇది అత్యంత అరుదైన ఫొటోగానే చెప్పాలి.తెలంగాణ సీఎం కేసీఆర్ ఇప్పుడు టీఆర్ఎస్ అధినేతగా కొనసాగుతున్నా.. పూర్వాశ్రమంలో ఆయన టీడీపీ నేతేనన్న విషయం అందరికీ తెలిసిందే. అప్పటికే సినీ రంగంలో ఎవరికీ అందనంత ఎత్తుకు ఎదిగిన ఎన్టీఆర్ టీడీపీ పేరిట రాజకీయ రంగ ప్రవేశం చేసే నాటికి ముందే కేసీఆర్ రాజకీయాల్లోకి వచ్చారు. కాంగ్రెస్ పార్టీ నేతగా ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించినా టీడీపీలోనే ఆయనకు రాజకీయ నేతగా గుర్తింపు దక్కింది. టీడీపీ పేరిట పార్టీ పెట్టిన ఎన్టీఆర్ పిలుపునందుకుని పలు రంగాలకు చెందిన వారు ఆ పార్టీలో చేరిపోయారు. ఎన్టీఆర్ అంటే అప్పటికే ఎనలేని అభిమానాన్ని పెంచుకున్నకేసీఆర్ కూడా టీడీపీలో చేరిపోయారు.

## సూట్ కేసు పార్టీలపై వేటు దిశగా అడుగులు

మన దేశంలో రాజకీయ పార్టీలు, పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూనే ఉంటాయి. అందులో చాలా వరకు పార్టీలు మఘలో పుట్టి పుబ్బలో మాయమై పోవడం జరుగుతంది. ముఖ్యంగా ఎన్నికల సమయలో కొత్త కొత్త పార్టీలు పుట్టుకు రావడం ఎన్నికల క్రతువు ముగియకముందే అంతర్ధానమై పోవడం కూడా జరుగుతుంది. అయితే, ఇలా పుట్టి అలా పోయే చాలా వరకు పార్టీలతో పెద్దగా ప్రమాదం ఉండదు. కానీ,సమాజంలో అంతో ఇంతో పలుకుబడి ఉండి, వ్యాపార ధోరణిలో రాజకీయ దుకాణాలు తెరిచే, పెద్దలతో ప్రజాస్వామ్యం పరిహాసం పాలవుతుందనే విమర్శలు చాలా కాలంగా చాలా చాలా వేదికల నుంచి వినిపిస్తూనే ఉన్నాయి. చివరకు కేంద్ర ఎన్నికల సంఘం, న్యాయస్థానాలు కూడా 'పుట్టగొడుగు' పార్టీల ముప్పును కట్టడి చెయవలసిన అవసరాన్ని గుర్తించాయి. కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందని పార్టీలపై చర్యలు తీసుకునేందుకు సిద్దమైందని విశ్వసనీయ సమాచారం. దేశ వ్యాప్తంగా సుమారు 2100 వరకు ఉన్న గుర్తింపు పొందని పార్టీలో, ఎన్నికల సంఘం నిబంధనలను పాటించని పార్టీలపై చర్యలు ఉంటాయని కేంద్ర ఎన్నికల సంఘం హెచ్చరించింది. ఇందులో ప్రధానంగా సమాజంలో అంతో ఇంతో పలుకుబడి ఉన్న వ్యక్తులు, రాజకీయ పార్టీలను ఏర్పాటు చేసి, ఆ పేరున పెద్ద ఎత్తున దేశ విదేశాల నుంచి విరాళాలు సేకరించడం, సేకరించిన విరాళాలను సొంత ఖాతాలో జమచేసుకోవడం జరుగుతోందనే ఆరోపణ తరచూ వినిపిస్తూనే ఉంటుంది. ఎవరి దాకానో ఎందుకు, అంత పెద్ద పేరున్న మెగాస్టార్ చిరంజీవి స్థాపించి మూసేసిన ప్రజారాజ్యం పార్టీ పై ఆ పార్టీలో కీలక బాధ్యతలు పోషించిన నాయకులే అలాంటి ఆరోపణలు చేశారు. సాధారణంగా రాజకీయ పార్టీలు సేకరించిన విరాళాలకు సంబందించిన సంబదించిన వివరాలను ఎన్నికల సంఘానికి తెలియ చేయవలసి ఉంటుంది. అలాగే, పార్టీ సభ్యత్వం, పార్టీ కార్యవర్గం, ఇతర వివరాలను ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘానికి తెలియ చేయవలసి ఉంటుంది. అయితే, చాలా వరకు 'పుట్టగొడుగు' పార్టీలు ఈ నిబంధనలను ఉల్లంఘించిన నేపధ్యంలో, కేంద్ర ఎన్నికల సంఘం ముందుగా గుర్తింపు పొందని పార్టీలపై చర్యలకు సిద్దమైంది. ఇందులో, తెలుగు రాష్టాలకు చెందిన పవన్ కళ్యాణ్ పార్టీ జనసేన, కేఏ పాల్ పార్టీ ప్రజాశాంతి పార్టీ, తెలంగాణలో ప్రొఫెసర్ కోదండ రామ్ సారధ్యం వహిస్తున్న తెలంగాణ జన సమితి పార్టీలు ఉన్నాయి. ఇందులో కేఏ పాల్ సారధ్యంలోని ప్రజాశాంతి పార్టీపై ఎప్పటినుంచో ఎన్నో ఆరోపణలున్నాయి. నిజా నిజాలు ఎలా ఉన్నప్పటికీ, పాల్ నోరు తెరిస్తే వందలు వేలు కాదు, లక్షలు కోట్లు, లక్షల వేల కోట్ల గురించే మాట్లాడతారు. ప్రపంచః దేశాలలో తనకు ఎంతో పలుకుబడి ఉందని అంటారు. సో.. ఆయన దేశ విదేశాల నుంఛి, పెద్ద ఎత్తున విరాళాలు సేకరించే అవకాశం ఉందనే అనుమానాలున్నాయి. అలాగే, పవన్ కళ్యాణ్ విషయంలోనూ కొన్ని ఆరోపణలు అయితే లేక పోలేదు. సో .. కేంద్ర ఎన్నికలసంఘం పుట్టగొడుగు పార్టీలపై చర్యలు తీసుకుంటే అందులో తెలుగు పార్టీల పేర్లు ఉన్నా ఆశ్చర్య పోనవసరం లేదు. అయితే, కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలను ఉల్లఘించిన పార్టీలపై ఎలాంటి చర్యలు తీసుకుంటుంది అనే విషయంలో ఇంకా స్పష్టత లేక పోయినా, ఈ నిర్ణయం వెనక విదేశీ నిధులతో దేశంలో అరాచకాన్ని సృష్టించేందుకు కొన్ని శక్తులు, కొన్ని సంస్థలు చేస్తున్న ప్రయత్నాలను కట్టిడిచేసే వ్యూహం ఉందని తెలుస్తోంది. నిజానికి, ఎన్జీవోలకు విదేశీ విరాళాలు అందకుండా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కొన్ని కఠిన చర్యలు తీసుకుంది. అయితే శతకోటి అనర్ధాలకు అనంతకోటి ఉపాయాలు అన్నట్లుగా, ఇంత కాలం ఎన్జీవోలుగా చెలామణి అయిన సంస్థలు రాజకీయ దుకాణాలు తెరిచి విరాలు సేకరిస్తున్నాయనే అనుమానంతో కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందని రాజకీయ పార్టీల పై కన్నేసిందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే గతంలోనూ కేంద్ర ఎన్నికల సంఘం 2005 నుంచి 2015 వరకు ఒక్కసారి కూడా పోటీ చేయని పార్టీలను గుర్తించి వాటిని రద్దు చేసింది, అప్పుడు రద్దయిన పార్టీల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అన్నా టీడీపీ, ఎన్టీఆర్ టీడీపీ, జై తెలంగాణ వంటి 15 పార్టీలు ఉన్నాయి.

ఈ పార్టీలు కాగితాల్లోనే తప్ప బయట ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించడంలేదని, పైగా కొందరు వ్యక్తులు ఈ పార్టీల పేరుతో మనీ లాండరింగ్ కు పాల్పడుతున్నారని ఈసీ భావించి రద్దు చేసింది. అలా రద్దయిన పార్టీల ఆర్థిక లావాదేవీలును ఐటీ శాఖ పరిశీలించి చర్యలు తీసుకుంది. ఎన్నికల సంఘం ఇప్పడు కూడా అదే పద్దతిని పాటిస్తుందా లేక ఇంకా కఠిన చర్యలు తీసుకుంటుందా అనేది తేలవలసి వుంది. నిజానికి, విదేశీ విరాళాలు సేకరిస్తున్న పార్టీలో చిన్నా చితక పార్టీలే కాదు, దేశంలో క్రైస్తవ మత ప్రచారానికి ఊత మిస్తున్న వైసీపీ, వైఎస్సార్ టీపీ వంటి పార్టీలు కూడా ఉన్నాయని, వాటి మీద కూడా చర్యలు ఉండవచ్చని అంటున్నారు.

## ఆ ఘనత ఎన్టీఆర్‌దే: మండవ



నిజామాబాద్: తెలుగు జాతికి నిండుగ వెలుగు నిచ్చిన ఘనత ఎన్టీఆర్‌దని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు కొనియాడారు. బోధన్‌లో శనివారం ఘనంగా దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండవ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండవ మాట్లాడుతూ.. ప్రపంచ స్థాయిలో తెలుగు జాతికి ఎనలేని గుర్తింపు తీసుకొచ్చిన మహనీయుడన్నారు. సినీ రాజకీయ రంగాల్లో ఎనలేని ప్రతిభ కనబరిచారని చెప్పారు. పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తీసుకు వచ్చారన్నారు. పేదలకు కూడు గూడు గుడ్డ అందించిన ధీశాలి ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు పేద ప్రజల గుండెల్లో నిలిచాయన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి రాజకీయ రిజర్వేషన్లు కల్పించారని చెప్పారు. మహిళలకు రిజర్వేషన్లతోపాటు యూనివర్సిటీలను ఏర్పాటు చేసి విద్యాపరంగా ప్రోత్సహించారని మండవ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

## సోమవారం నాటి ప్రజావాణి వాయిదా

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల**



వికారాబాద్ బ్యూరో 28 మే ప్రజాపాలన :ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఈ సోమవారం 30 న అనివార్య కారణము వల్ల రద్దు చేయడమైనదని జిల్లా కలెక్టర్ నిఖిల తెలియజేసినారు. కావున జిల్లా ప్రజలు ఇట్టి విషయాన్ని గ్రహించి ఈ నెల 30 న సోమవారం కలెక్టర్ కార్యాలయానికి వచ్చి ఇబ్బంది పడకూడదని కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేసినారు.

## కిం కర్తవ్యం.. కేసీఆర్ వ్యూహాలు..!

(మొదటి పేజీ తరువాయి)

కానీ, రెండు రోజుల ముందుగా మే 23నే ఆయన అకస్మాత్తుగా హైదరాబద్ తిరిగి వచ్చారు.ఇప్పుడు మళ్ళీ గురువారంప్రధాని మోడీ రాష్ట్రంలో పర్యటిస్తున్న సమయంలోనే, బెంగుళూరు వెళ్లారు. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం బెంగళూరు నుంచి ఆయన శుక్రవారం మహారాష్ట్రలోని రాలేగావ్ సిద్ధికి వెళ్లి, సామాజిక ఉద్యమకారుడు అన్నా హజారేను కలవవలసి ఉంది. ఆపై శిరిడీలో సాయిబాబాను దర్శించుకొని హైదరాబాద్ తిరిగిరావాల్సిఉంది. కానీ కేసీఆర్ అనూహ్యంగా బెంగళూరు పర్యటన ముగియగానే నేరుగా హైదరాబాద్ తిరిగొచ్చారు. నిజానికి, జాతీయ రాజకీయాలకు సంబంధించి కేసీఆర్ ప్రయాణం సాఫీగా సాగడం లేదు. ఢిల్లీకి ముందే, తమిళనాడు, మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాలు పర్యటించి, ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రులను, ఎన్సీపీ అదినేత పవార్ వంటి సీనియర్ నాయకులను కలిసి కాంగ్రెస్ యేతర, బీజేపీ యేతర ఫ్రంట్ ఏర్పాటు గురించి చర్చించి వచ్చారు.అయితే, ఆ చర్చలు ఏవీ ఫలించలేదు. కాంగ్రెస్ 'చేయి' వదిలేది లేదని పవార్ నుంచి స్టాలిన్ వరకు అందరూ స్పష్టం చేయడంతో, కేసీఆర్ స్వరం మార్చి మరో రూట్'లో వెళుతున్నారు. అయితే, ప్రస్తుత పరిస్థితిలో కేసీఆర్ ఆశిస్తున్నట్లుగా ప్రాంతీయ పార్టీలన్నీ ఏకం కావడం అయ్యే పనేనా అంటే, రాజకీయ విశ్లేషకులు, 2024 లోక్ సభ ఎన్నికలకు ముందు ప్రతిపక్ష ప్రాంతీయ పార్టీలు ఏకం కావడం అయ్యే పని కాదనే అంటున్నారు.అయితే, కేసీఆర్'కు ఈవిషయం తెలియదా అంటే, తెలియదాని కాదు, కానీ, లోక్ సభ ఎన్నికలకంటే ముందు వచ్చే అసెంబ్లీ ఎన్నికల గండం గట్టేక్కే ఎత్తుగడలో భాగంగానే ఆయన. 2018లో ప్లే చేసిన ట్రిక్'నే మళ్ళీ మరోమారు ప్లే చేస్తున్నారని, అంటున్నారు. అందుకే కేసీఆర్ ప్రస్తుత రాజకీయాని, 'జాతీయ అజెండా, ప్రాంతీయ జెండా' గా పేర్కొంటున్నారు.

## ప్రధాని రాకతో రాష్ట్రంలో కాషాయ శకం ప్రారంభమైంది

(మొదటి పేజీ తరువాయి)

కానీ కేసీఆర్ నిరంకుశ పాలనలో ఎవరి ఆకాంక్షలు నెరవేరడం లేదని మోడీ అన్నట్లు ఆమె చెప్పారు.తెలంగాణకు విముక్తి కావాలి..కుటుంబ పాలనను, కుటుంబ పార్టీలను తరిమేస్తేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని ప్రధాని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో కొత్త చరిత్ర రాస్తమని తేల్చి చెప్పారు. మోడీ వస్తున్నారంటేనే సీఎం కేసీఆర్‌కు వెన్నులో వణుకు పుడుతోందని ఆమె విమర్శించారు. అందుకే కర్ణాటకకు పోయి దాక్కున్నాడని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు ఏం పని ఉందని బెంగుళూర్ వెళ్లారు?.. సమస్యలు ఉంటే మోడీని సీఎం నేరుగా కలిసి చెప్పుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. ప్రతిదానికి కేంద్రంపైన, ప్రధానిగారిపైన ఆరోపణలు చేయడం తప్ప...కేసీఆర్ కు ఇంకేదీ చేత కాదని మండిపడ్డారు. తెలంగాణలో పార్టీ కోసం కార్యకర్తలు పోరాడుతున్న తీరును ప్రధాని ప్రస్తావించడంతో కాషాయదళంలో కొత్త కళ కనిపించిందని..ఇదే ఉత్సహంతో కేసీఆర్‌ను గద్దె దించి కాషాయ జెండాను ఎగరేస్తామని విజయశాంతి దీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ని ఆదరించండి

(మొదటి పేజీ తరువాయి)


కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. వరంగల్ రాహుల్ సభ రైతు డిక్లరేషన్ వివరాలను స్థానికులకు వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 2లక్షల వరకు ఒకే విడతలో రుణమాఫీ చేస్తామని వెల్లడించారు. రైతు బంధు మొత్తాన్ని 15 వేలకు పెంచుతామని, కౌలు రైతులకు కూడా వర్తింప చేస్తామన్నారు. అనంతరం పొన్నం ప్రభాకర్ స్థానికులతో ముఖాముఖి నిర్వహించి రైతుల సమస్యలు అడిగి తెలుసున్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

పోరాటం యూపీని కాపాడుకోవడమే కాదు.. ప్రజాస్వామ్యం, సోషలిజం, లౌకిక వాదాన్ని రక్షించుకుంటామని స్పష్టం చేశారు. కాషాయ పార్టీ వీటిపై దాడులు చేసి సంస్థలను నాశనం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తెలంగాణలో ముగిసిన పదో తరగతి పరీక్షలు



హైదరాబాద్, మే 28, (ప్రజాపాలన ప్రతినిధి) : హైదరాబాద్ : తెలంగాణ వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 23న పది పరీక్షలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. టెన్త్ ఎగ్జామ్స్‌కు 5,08,143 మంది రిజిస్టర్ చేసుకోగా, 5,03,114 మంది హాజరయ్యారు. 167 మంది ప్రయివేటు విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 87 మంది అటెండ్ అయ్యారు. ఇక మిగిలిన రెండు పరీక్షలను మే 30, 31వ తేదీల్లో నిర్వహించనున్నారు. పేపర్ 1(సంస్కృతం, అరబిక్) ఎగ్జామ్‌ను 30న, పేపర్ 2ను 31న నిర్వహించనున్నట్లు బోర్డు అధికారులు తెలిపారు. ఎస్ఎస్‌సీ వొకేషనల్ కోర్సు(థియరీ) పరీక్షను జూన్ 1న నిర్వహించనున్నారు. జూన్ 2వ తేదీ నుంచి టెన్త్ పేపర్ వాల్యూయేషన్ జరగనుంది.

## పేదరిక నిర్మూలనే షర్మిలమ్మ లక్ష్యం

**వైయస్సార్ తెలంగాణ పార్టీ దళిత విభాగం జిల్లా అధ్యక్షులు మద్దెల**



మధిర మే 28 ప్రజాపాలన ప్రతినిధి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని గెలిపించాలని ఆపార్టీ దళిత విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షులు రిటైర్డ్ సీఐ మద్దెల ప్రసాదరావు కోరారు. శనివారం సత్తుపల్లిలో పునర్ ప్రారంభమైన వైయస్ షర్మిల పాదయాత్రలో ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా మద్దెల ప్రసాదరావు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం కావాలంటే షర్మిలమ్మ రావాలన్నారు. నిధులు నీళ్లు నియామకాల కోసమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ 8 ఏళ్ల పాలనలో ప్రజలకు ఎటువంటి మేలు జరగలేదన్నారు. దీన్ని గ్రహించిన వైఎస్ షర్మిల మండుటెండను సైతం లెక్కచేయకుండా రాష్ట్రంలో రాజన్న రాజ్యాన్ని స్థాపించడం కోసం పాదయాత్ర చేస్తున్నారని ఆయన తెలిపారు. షర్మిల అధికారంలోకి వస్తే పోడు భూములకు పట్టాలు ఇస్తారని ఎస్సీ ఎస్టీ బీసీ గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. నిరుద్యోగులకు, మహిళలకు రైతులకు యువతకు షర్మిల అండగా ఉండి పోరాటాలు చేస్తారన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే పేరుతో మధిర నియోజకవర్గంలో రెండు పంటలు పండే రైతులకు చెందిన భూములను అధికారులు బలవంతంగా తీసుకుంటే సహించేది లేదన్నారు. పాదయాత్ర రాష్ట్ర కో-ఆర్డినేటర్ వాడుక రాజగోపాల్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కో ఆర్డినేటర్ గడిపల్లి కవిత నాయకత్వంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్కినేని సుదీర్ ఆధ్వర్యంలో వైఎస్ షర్మిల పాదయాత్ర విజయవంతంగా కొనసాగుతుందన్నారు.

## మహనీయుల ఉత్సవాలు



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి మే 28:ఈరోజు కర్ణాటకలోని సేడం తాలూకా కందరాయ పల్లి గ్రామంలో దళిత్ మాదిగ సమన్వయ సమితి ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాలు జరపడం జరిగింది. అందులో భాగంగా ముఖ్య అతిథులుగా కొడంగల్ నియోజకవర్గ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు: రమేష్ బాబు.కొడంగల్ నియోజకవర్గం,%దీఱా% జార్జి ఇన్చార్జి: డా" వెంకటేశ్వర్లు. అంగడి రాయ్చూర్ సాయిలు టీచార్ గారిని పిలవడం జరిగింది. సభను ఉద్దేశించి రమేష్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ గారి బావ జలాలను ప్రతి ఇంటికి ప్రతి గుండె కు ప్రతి గడపకు చేర్చే విధంగా మహనీయులను స్మరించుకోవాలని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గ ఏ.వై.యస్. సహాయ కార్యదర్శి:జి.అశోక్. కొడంగల్ మండల ఏ.వై.యస్. ఇంచార్జి: ఎం.వెంకటేశం. అలీ ఖాన్ పల్లి ఏ.వై.యస్. అధ్యక్షుడు:రాము. భీమేష్. అశోక్. వెంకటేష్. అంబేద్కర్ వాదులు పెద్దలు, యువతి,యువకులుతదితరులు పాల్గొన్నారు.

## డిఈఓ పై చర్యలు తీసుకోవాలి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహ స్థానిక కార్యదర్శి సయ్యద్**

జన్నారం రూరల్, మే 28, ప్రజాపాలన: నిబంధనలు విస్మరించి నప్రైవేట్ విద్యా సంస్థలుపై చర్యలు తీసుకోవడం




లో విఫలమైన డీఈఓనీ సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహ స్థానిక కార్యదర్శి సయ్యద్ డిమాండ్ చేశారు. మండలం కేంద్రంలో శనివారం సమావేశం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ నిబంధనలను విరుద్ధంగా వ్యవహరిస్తున్న మీన్స్ విద్యాసంస్థల పై , ఇతర ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలు కోవాలని పిర్యాదు చేసినా స్పందించడం లేదని ఆరోపించారు. విద్యా సంస్థల ఆర్థిక దోపిడీ గురించి వినతులు తెలిపితే మాకు సంబంధం లేదని సంబంధాలు ఇస్తున్నారని అయన అవేదన వ్యక్త పరచారు, మీన్స్ విద్యాసంస్థలు సమస్యపై జిల్లా కలెక్టర్ వరంగల్ ఆర్జేడీ ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు, నెల రోజులు పైగా గడుస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారులు నిర్లక్ష్యమని అన్నారు, విధుల పట్ల నిర్లక్ష్యం ఉన్నటువంటి ఈ అధికారులను సస్పెండ్ చేయాలని అని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో నాయకులు రాకేష్ , అస్లాం, ముదస్సిర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఎస్.ఎస్.సి., ఇంటర్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం

**జిల్లా విదాశాఖ అధికారి వెంకటేశ్వర్లు**

మంచిర్యాల బ్యూరో, మే28, ప్రజాపాలన :జిల్లాలో ఈ నెల 31వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఓపెన్ ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా విదాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31 నుండి జూన్ 18వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 8.30 గం?ల నుండి 11.30 గం?ల వరకు ఓపెన్ ఎస్.ఎస్.సి., ఇంటర్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఓపెన్ ఎస్.ఎస్.సి. పదవ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల-మంచిర్యాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల-పాతమంచిర్యాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల - తీగల్పహాడ్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల - మంచిర్యాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల - ఇంక్లైన్-2, బెల్లంపల్లి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల బెల్లంపల్లిలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఓపెన్ ఇంటర్ పరీక్షల నిర్వహణ కొరకు ఆదర్శ పాఠశాల మంచిర్యాల, ఆర్.బి.హెచ్.వి.-మంచిర్యాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సినిమావాడ, మంచిర్యాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల%--%సాయికుంట, ప్రభుత్వ ఉన్నత పాఠశాల-గర్మిళ్ళ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-బజార్ ఏరియా, బెల్లంపల్లి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల-బెల్లంపల్లి లలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు పరీక్షల సమయానికి ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు సహకరించాలని తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులను అందించిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి మే 28 ఇది ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి నియోజవర్గం నియోజకవర్గంలోని పలు మండలాల లబ్ధిదారులకు, బెల్లంపల్లి పట్టణానికి చెందిన , 30 మంది లబ్ధిదారులకు ముప్పై లక్షల, మూడు వేల, నాలుగు వందల ఎనభై , రూపాయల కళ్యాణలక్ష్మి, షాదీముభారఖ్ చెక్కులను శనివారం స్థానిక క్యాంపు అందచేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య .ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ టి, సత్యనారాయణ , బెల్లంపల్లి ఎంపీపీ గోమాస శ్రీనివాస్ , ఆకెనపల్లి ఎంపీటీసీ సుభాష్ రావు , ఇతర ఎంపీటీసీలు, సర్పంచ్ లు, బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బి, సుదర్శన్ , కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు, ఎమ్మార్వో కుమారస్వామి , డిప్యూటీ ఎమ్మార్వో మానిక్ రావు , ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా దొడ్డ మనిషి రెడ్డి జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం మే తేది 28 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం తెరాస విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు దొండ మనిష్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తెరాస యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జెర్కోని రాజు , తెరాస విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి పి. రాజ్ కుమార్ తెరాస విద్యార్థి విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి విజయ్ , మహేష్ చారి , శ్రావన్, శివ రెడ్డి, జైపాల్ తదితరులు పాల్గొన్నారు

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు ఫూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో ఫూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన
సంపాదకీయం
ఆదివారం 29, మే 2022

## పెరిగిన ధరల పాపం కేంద్రానిదే

ప్రధాని మోదీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం 2014లో అధికార పగ్గాలు చేపట్టకముందు పెట్రోల్ రూ.66, డీజిల్ రూ.50.32 ఉంటే, 2022లో పెట్రోల్ రూ.119, డీజిల్ రూ.110కి పెరిగాయి. 2014లో గ్యాస్ ధర రూ.423 ఉంటే, ఇప్పుడు రూ.1050లకు చేరింది. గతంలో కేంద్ర ప్రభుత్వం గ్యాస్‌పై ఇచ్చిన సబ్సిడీని క్రమంగా ఎత్తివేసే స్థాయికి తీసుకువచ్చారు. చమురు, గ్యాస్ ధరల పెరుగుదలతో ప్రజల కొనుగోలు శక్తి దారుణంగా క్షీణించింది. రవాణా ఛార్జీలు పెరిగి, నిత్యావసరాలు, కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. ద్రవ్యోల్బణం రేటు రికార్డు స్థాయిలో 8 శాతానికి పెరిగింది. ఎల్‌పిజి గ్యాస్ ధర పెరగడంతో ప్రధాని గొప్పగా చెప్పుకునే పేద గృహిణులకు అందించిన పిఎం ఉజ్వల పథకం నిరుపయోగంగా మారింది. గత ఆర్థిక సంవత్సరంలో ఈ పథకం కింద 90 లక్షల మంది గ్యాస్‌ను రీఫిల్ చేసుకోలేదని, మరో కోటి మంది ఒక్కసారి మాత్రమే రీఫిల్ చేసుకున్నారని ఇటీవల సమాచార హక్కు చట్టం కింద చేసుకున్న దరఖాస్తు ద్వారా బైటపడింది. దీంతో లబ్ధిదారులు తిరిగి కట్టెల పొయ్యి మీద వండే పాత పద్ధతిలోకి వెళ్ళిపోతున్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలతో పథకాలు ఎలా డొల్లగా మారుతున్నాయో తెలియజేస్తోంది. ఇటీవల ప్రజల్లో వ్యక్తమవుతున్న వ్యతిరేకతను చల్లార్చేందుకు పెట్రోలు, డీజిల్‌పై కేంద్ర ప్రభుత్వం సెస్, సర్‌ఛార్జ్‌లను లీటర్‌కు రూ.9వరకు తగ్గించి, ఎల్‌పిజిపై రూ.200 వరకు సబ్సిడీ ఇస్తామని ప్రకటించింది. ఇది బారాణా పెంచి చారాణా తగ్గించినట్లుగా ఉన్నది. వాస్తవానికి తగ్గించేదేదో నేరుగా చమురు కంపెనీలే పెట్రోలు, డీజిల్ ధర తగ్గిస్తే అందుకు అనుగుణంగా అటు కేంద్రం, ఇటు రాష్ట్రం విధించే పన్నులు, సెస్సులు తగ్గుతాయి. అలా కాకుండా కేంద్రం తెలివిగా రాష్ట్రాలకు వాటా పంచాల్సిన అవసరం లేని సెస్, సర్‌ఛార్జీలను భారీగా పెంచి, ఖజానాను నింపుకొని, ఇప్పుడు తగ్గించి, రాష్ట్రాలు కూడా తగ్గించాల్సిందిగా కోరుతోంది. వ్యవసాయ రంగానికి, వాణిజ్య వస్తువుల రవాణా, వైద్యం ఇతర అత్యవసర సేవలకు వాహనాలు కావాలి. వాటికి వాడే డీజిల్ ధరలు పెరగడంతో ఆయా సంస్థలు కుంగిపోయాయి. అత్యాధునిక పద్ధతులు వచ్చిన తరువాత ఎక్కువగా యంత్రాలతోనే వ్యవసాయం చేస్తున్నారు. ట్రాక్టర్, హార్వెస్టర్స్, వరికోతలు తదితర యంత్రాలు అందుబాటులోకి వచ్చాయి. ఇవన్నీ డీజిల్‌తో నడిచేవే. డీజిల్ రేట్లు పెరగడంతో వీటి వాడకం ఖరీదైంది. అద్దె ధర రెట్టింపు అయింది. ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని సాకుగా చూపి దేశంలో వంటనూనె ధరలు విపరీతంగా పెంచేశారు. అక్రమ నిల్వలను నివారించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయి. వంటనూనెల ధరలే కాకుండా పప్పులు, ఉప్పులు, చింతపండు, కారం లాంటి నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. పెరుగుతున్న ధరలకు కేంద్ర ప్రభుత్వ పన్ను విధానాలు ఒక ప్రధాన కారణం. పన్ను అధికారాన్ని రాష్ట్రాల నుంచి కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకున్నది. 'ఒకే దేశం – ఒకే పన్ను' అనే ఆకర్షణీయమైన నినాదంతో జిఎస్‌టి ద్వారా రాష్ట్రాల ఆదాయంపై పట్టు సాధించిన కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలకు విడిచిపెట్టిన పెట్రోలు, డీజిల్ వంటి వాటిపై కూడా సెస్సు, సర్‌ఛార్జ్‌ల పేరుతో బాదుతోంది. గురివింద గింజ సామెత లాగా ప్రధాని నరేంద్రమోదీ నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల మీద సెస్సులు పెంచుకుంటూ పోతూ రాష్ట్రాలు పన్నులు తగ్గించాలని చెబుతున్నారు. దేశం ఆదాయాన్ని సమకూర్చుకొని, రాష్ట్రాలు ఆదాయాన్ని తగ్గించుకోవాలని చూడటమంటే రాష్ట్రాలు ఆర్థికంగా చితికిపోయి, దేశం మీద ఆధారపడే విధంగా మలచుకోవాలనే దురుద్దేశం ఇందులో దాగి ఉన్నది. దేశ ఆదాయాభివృద్ధి కోసం మాత్రమే ధరలలో నియంత్రణ జరగడం లేదని, పన్నులు వడ్డించక తప్పదని చెబుతున్న బిజెపి నాయకులు దేశం ఆర్థిక లోటులో ఎందుకు ఉందో సమాధానం చెప్పాలి. పేదవారు మాత్రం నిరుపేదలుగా మారుతున్నారు. ధనికులు మరింత ధనికులుగా మారి అంతర్జాతీయంగా కుబేరులయ్యారు. అదానీ, అంబానీ లాంటి వారు ప్రపంచ దేశాల కుబేరుల ఆదాయంతో పోటీ పడి తమ సంపదను పెంచుకుంటున్నారు. మరోవైపు గుప్పెడు మంది కార్పొరేట్లకు లక్షల కోట్ల రాయితీలు, పారు బకాయిల రద్దు సరిపోదన్నట్లుగా ప్రభుత్వరంగ సంస్థల భూములు, ఆస్తులను కూడా కట్టబెట్టేందుకు కేంద్రం తెగబడుతోంది. ఇప్పటికైనా మోదీ ప్రభుత్వం కళ్లు తెరిచి చమురు కంపెనీలకు ముక్కుతాడు వేసి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించి సామాన్యుడి కొనుగోలు శక్తిని పెంచాలి. లేకపోతే భారతదేశంలో కూడా తీవ్రమైన ఆర్థిక సంక్షోభం వచ్చి పేదవారు మనుగడ సాగించడం కష్టం అవుతుంది.

## రైతు ముఖ చిత్రం



రెప్పల చాటున దాగిన కన్నీళ్లు
ఎప్పుడో ఆవిరైపోయాయి
ఏడవటానికి ఇప్పుడు ఒక్క
కన్నీటి చుక్క కూడా మిగలలేదు

ఏటేటా ఇదే తంతు
పంట చేతికి వచ్చే సరికి
ఏదోరూపంలో ఒక ఉపద్రవం
నేనున్నాను అంటూ తొంగి చూస్తుంది

విత్తు నాటిన క్షణం నుండి
పంట కోతకు వచ్చే వరకు
పసిపాప పొత్తిళ్ల నుండి
నడక వచ్చేవరకు సాకినట్టుగా సాకాలి

శ్రమసాగరంలో ఓలలాడుతూ
రెక్కల కష్టంతో తడారకుండా చూస్తూ
చీడపీడల, కల్తీ పురుగు మందుల మధ్య
నలిగిపోతు వెన్ను వంగిన పట్టించుకోడు

తెగిడిన నోళ్లే కానీ పొగిడిన నోళ్లు ఉండవు
ప్రగల్భాలు పలికే నేతలు కొందరు
సాయం చేసే దయామయులు
కానరారు
రైతు ముఖ చిత్రం అబేధ్యాల కోట.

– గాదిరాజు రంగరాజు

# సమ్మిళిత అభివృద్ధికి కులగణన కీలకం




దేశంలో అమలవుతున్న అంబేడ్కర్ రాజ్యాంగానికి వ్యక్తి స్వేచ్ఛే పునాది. అందరూ సమానమే అన్న సిద్ధాంతంపైనే ఈ రాజ్యాంగం నిర్మితమైంది. పుట్టుకతోనే ఒక సామాజిక వర్గం వారు ఎక్కువ, మరొకరు తక్కువ అన్న పాతకాలపు విశ్వాసాలను పూర్తిగా తిరస్కరించి నూతన శకానికి బాటలు వేసిన ధర్మశాస్త్రం ఇది. ప్రభుత్వమైనా, ప్రజలైనా దీన్ని అనుసరించాల్సిందే. ఏ నిర్ణయమైనా దీనికి లోబడే తీసుకోవాలి. ప్రస్తుతం కులాలవారీగా జనాభా లెక్కల సేకరణ రాజ్యాంగబద్ధమా కాదా? అన్నది చర్చనీయాంశంగా మారింది. అందరూ సమానమని రాజ్యాంగమే చెబుతున్నప్పుడు కులాలవారీ లెక్కలు ఎందుకన్న వాదన ప్రధానంగా వినబడుతోంది. మరో వైపు కులం జన్మతః వచ్చేది. ఏ కులంలో పుట్టాలన్నది ఎవరికి వారు నిర్ణయించుకునేది కాదు. దీంట్లో వ్యక్తుల ప్రమేయం ఏమీ ఉండదు. ఎంత వద్దనుకున్నా దేశంలో ఇదొక వాస్తవం. ఏ నిర్ణయాన్నయినా వాస్తవాల ఆధారంగా తీసుకోవాల్సి ఉంటుంది కాబట్టి, కులాల వివరాలు తెలుసుకుంటే తప్పేమిటి, నష్టం ఏమిటన్న ప్రతివాదనలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత సమాజ స్థితిగతులను పరిశీలిస్తే కులగణన రాజ్యాంగబద్ధమే అవుతుంది. రాజ్యాంగం ఆశించిన స్వేచ్ఛ, సమానత్వాలు ఎంతవరకు ఆచరణలోకి వచ్చాయని తెలుసుకోవడానికి కులాల వివరాలు ఓ గీటురాయిగా నిలుస్తాయి. ఆర్థిక ప్రగతి, ఆ కారణంగా జరిగే సమాజంలో వచ్చిన మార్పుల గురించి తెలుసుకోవడానికి ఇవి ఉపకరిస్తాయి. కులగణన ద్వారా సమాజంలో విభేదాలు తలెత్తుతాయన్న ఆందోళనలను, అపోహలను పక్కనపెట్టి పాజిటివ్‌గా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమయింది. కులాన్ని రెండు కోణాల్లో పరిశీలించాలి. ఒకటి సామాజికపరమైనది. రెండోది ఆర్థిక అంశాలకు సంబంధించినది. కులాన్ని ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించే సమూహం, వస్తు–సేవలు అందించే బృందంగా భావించవచ్చు. కులవృత్తికి ఆర్థిక రంగంలో ఉన్న ప్రాధాన్యం ఇంతా అంతా కాదు. ప్రస్తుతం ఎవరైనా కులవృత్తిని మాత్రమే చేపట్టాలన్న నిబంధన ఏమీ లేదు. నచ్చిన వృత్తి చేపట్టుకోవచ్చు. ఇది అంబేడ్కర్ రాజ్యాంగం కల్పించిన సువర్ణ అవకాశం. అదే సమయంలో ఎవరైనా కులవృత్తిని చేసుకోవాలని అనుకుంటే దాన్నీ కాదనలేరు. దానిని మరింత ఆధునిక పద్ధతుల్లో, లాభసాటిగా, నవీన సాంకేతిక విధానాల్లో నిర్వహించుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకు ప్రభుత్వ చేయూత తప్పనిసరి. ప్రభుత్వ సాయం అందాలంటే ఏ కులవృత్తి స్వరూపం ఏమిటి? దాంట్లో ఎన్ని పద్ధతులు, ఎన్ని స్పెషలైజేషన్లు ఉన్నాయి? ఏ విధానాన్ని ఎంతమంది అనుసరిస్తున్నారు? వీటిని అభివృద్ధి చేయడానికి మార్గాలేమిటి? మొత్తంగా కావాల్సిన ప్రణాళిక ఏమిటి– ఈ సమాచారం మొత్తం ప్రభుత్వం వద్ద ఉండాలి. అంటే ఆ కులవృత్తి చేస్తున్నవారి వివరాలు ప్రభుత్వం వద్ద ఉండాలి. ఇవన్నీ కావాలంటే కులగణన జరగాలి. కులాన్ని ఒక ఆర్థికాభివృద్ధి ఇంజనుగా పరిగణించినప్పుడు దాని గణాంకాలను సేకరించడం తప్పనిసరి అవుతుంది. ప్రణాళికల రూపకల్పనకు ఇది పునాదిగా ఉంటుంది. మన దేశంలో ప్రణాళికా రచన రెండు రూపాల్లో జరుగుతుంది. ఒకటి 'ప్లానింగ్ ఫ్రం ఎబౌ'. అంటే దేశాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి ఎలాంటి వసతులు కల్పించాలి? ఏయే ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వాలి? తదితర విషయాలను పరిగణలోకి తీసుకుంటారు. మౌలిక వసతుల కల్పనకు ఈ విధానాన్ని అనుసరిస్తారు. మొత్తం దేశ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉన్నందున ఈ పద్ధతే సరైనది. ఉమ్మడి సౌకర్యాల కల్పనకు ఇది మేలైన విధానం. రెండోది 'ప్లానింగ్ ఫ్రం బిలో'. ఇది ప్రజలకు వ్యక్తిగతంగా లబ్ధి కలిగించి, వారి ఆర్థిక ఉన్నతికి ఉద్దేశించినది. ముందుగా క్షేత్రస్థాయిలో ప్రజల స్థితిగతులను సేకరించి, ఆ వివరాలను జాతీయ స్థాయిలో క్రోడీకరించి, అందుకు అనుగుణంగా ప్రణాళికలను రూపొందించడం. దీని ద్వారా పేదరికం వివరాలు తెలుస్తాయి. తిండిలేని వారు ఎందరు? ఇల్లు లేని వారు ఎందరు? తదితర సమాచారాన్ని సేకరించవచ్చు. రేషన్ పంపిణీ, గృహ నిర్మాణం వంటి పథకాలకు ఈ వివరాలు సరిపోతాయి. ఆధునిక కాలంలో ఇలాంటి 'మైక్రో ప్లానింగ్' ఫలితాలు అందించే ఆచరణాత్మక విధానంగా మారింది. క్షేత్ర స్థాయిలో ఉపాధి కల్పించాలంటే ఏమి చేయాలి? ఏ పథకాలను అమలు చేయాలి? ఇదే పెద్ద సమస్య. దీని పరిష్కారానికి మొదట కింది స్థాయిలో ఉన్నవారు ప్రస్తుతం ఏ పనులు చేస్తున్నారో తెలియాలి. వారి ఆలోచనలు ఏమిటి? ఏమి కోరుకుంటున్నారు? ఏ విధంగా సాయం అందించాలి? తదితర వివరాలన్నీ తెలుసుకోవాలి. అప్పుడే ఆచరణాత్మక పథకాల రూపకల్పన సాధ్యమవుతుంది. ఇది జరగాలంటే సులువైన మార్గం కులగణనే. కొన్ని ఉత్పత్తి కులాలు దేశమంతటా ఉన్నా, అన్ని చోట్లా ఒకే తరహా పరిస్థితులు లేవు. ఎంతో వైవిధ్యం ఉంది. ఇది తెలియాలంటే ఏ వృత్తివారు ఎక్కడ ఎందరు ఉన్నారో తెలియాలి కదా! ఇందుకు కులగణన తప్ప ఇంకే మార్గం ఉంది? సమానత్వ సాధనలో మరో అంశం నచ్చిన వృత్తిని, ఉపాధిని ఎంచుకోవడం. ఎవరి ఆసక్తి, శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా వారు ఇష్టమైన పని చేసుకోవచ్చు. ఈ రాజ్యాంగ ఆశయం ఎంతవరకు అమలవుతోందని తెలుసుకోవడానికి కులాల వారీ జనాభా గణన ఒక మార్గం. ఏదైనా ఒక కులం వివరాలు సేకరించే సందర్భంలో కులవృత్తి చేస్తున్నవారు ఎందరు? ప్రభుత్వం, ప్రయివేటు ఉద్యోగాలు పొందినవారు ఎందరు? వ్యాపారాల్లో ఎందరు స్థిరపడ్డారు? తదితర వివరాలు సేకరిస్తే ఆ సామాజిక వర్గం పరిస్థితి అర్థమవుతుంది. సమ సమాజ స్థాపన దిశగా అడుగులు పడుతున్నదీ లేనిదీ తెలుస్తుంది. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి సమ్మిళితంగా లేదు. ఈ అంతరాల కారణంగానే ఎస్టీ, ఎస్సీ వర్గీకరణ జరగాలన్న డిమాండ్లు వస్తున్నాయి. దీనిని వద్దనడానికిగానీ, ఆమోదించడానికిగానీ ప్రభుత్వం వద్ద ఆయా కులాల సమాచారం ఉండాలి కదా! ఆర్థికంగా, సామాజికంగా ఏ రూపంలో అభివృద్ధి సాధించాలన్నా తొలుత ప్రణాళిక ఉండాలి. ప్రణాళిక రూపొందించాలంటే అందుకు విశ్వసనీయమైన గణాంకాలు అత్యవసరం. కులాల లెక్కింపు ద్వారా ఈ వివరాలు తెలుస్తున్నప్పుడు దానికి అడ్డు చెప్పడం ఎందుకు? రాజ్యాంగంలోని మరో ప్రధాన ఆశయం ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పాటు, అన్ని దశల్లోనూ ప్రజలకు ప్రమేయం ఉండాలి. అది ఎంతవరకు ఆచరణలోకి వచ్చిందని తెలుసుకోవడానికి కులాల లెక్కలు ఒక ప్రమాణంగా ఉంటాయి. వివిధ కారణాలు, పరిమితుల కారణంగా అన్ని సామాజిక వర్గాల వారికీ పరిపాలనలో అవకాశాలు రాకపోవచ్చు. కానీ ప్రణాళికల రూపకల్పనలోనూ, ఇతర సందర్భాల్లోనూ వారికి తప్పకుండా చోటు కల్పించాల్సి ఉంటుంది. ఇది ఎంతవరకు జరుగుతోందో తెలుసుకోవాలంటే లెక్కలు తీయాలి కదా! సాంకేతిక పరిజ్ఞానం విస్తరించిన ఆధునిక కాలంలో ఎవరు ఏ పనయినా చేసుకోచ్చు. ఇందుకు కులం ప్రాతిపదిక కాకూడదు. ఇది రాజ్యాంగం చెబుతున్న సూత్రమే. దీని అమలును అంచనా వేయడానికి కూడా కులాల వారీ లెక్కలు సేకరించాల్సి ఉంటుంది. బ్రిటిషు కాలంలో కులాల వారీగా జనాభా లెక్కల సేకరణ జరిగింది. కులాల జనాభా శాతాలు కొంచెం అటూఇటూగా అవే కొనసాగుతాయన్న అభిప్రాయాలు ఉన్నాయి. శాతాలు తెలిసినప్పుడు కచ్చితమైన సంఖ్యను లెక్కించడానికి అభ్యంతరం ఎందుకు? ప్రస్తుతం పార్టీలన్నీ 'బూత్ లెవల్ మేనేజ్‌మెంట్' పేరుతో కులాలు, ఉప కులాల వివరాలు సేకరించి, ఎవరు ఎంత శాతం ఉన్నారో లెక్కలు తీస్తున్నాయి. అందువల్ల కులాల సమాచారం రహస్యమేమీ కాదు. అందరికీ తెలిసిన సమాచారాన్ని అధికారికంగా లెక్కిస్తే ఇబ్బంది ఏముంది? అభ్యంతరాలు ఎందుకు?

# ముల్షీ సత్యాగ్రహం

సేనాపతి బాపట్ (1880–1967) సారథ్యంలో సాగిన ముల్షీ సత్యాగ్రహం భారతదేశంలోనే కాదు, ప్రపంచంలోనే మొట్టమొదటి డ్యామ్ వ్యతిరేక ఉద్యమం. వలస పాలనా పద్ధతులు, పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా జరిగిన సమష్టి పోరాటమది. 'వ్యవసాయ సమాజం పారిశ్రామికీకరణ వైపు అడుగులు వేసిన సందర్భంలో ఎదురయ్యే బాధాకర సమస్యలకు మల్షీ పోరాటం ఒక తొలి నిదర్శనం. నర్మదా బచావో ఆందోళనకు అది పూర్వగామి మాత్రమే కాదు, సింగూర్, నందిగ్రామ్‌లలో వలే సన్నకారు చిన్నకారు రైతుల భూములను రాజ్య వ్యవస్థ ఒక ప్రైవేట్ కంపెనీకి నిర్బంధంగా అప్పగించడానికి పూనుకుంటే సంభవించే నిరసనలను ముందస్తుగా చూపిన ఉద్యమమది' అని రామచంద్ర గుహ విశ్లేషించారు. భారత రాజ్యాంగం నిర్దేశించిన రీతిలో జాతి నిర్మాణానికి స్ఫూర్తినిస్తోన్న పోరాటాలు ఎన్నో మన జాతీయోద్యమంలో జరిగాయి. వాటిలో ఒకటి ముల్షీ సత్యాగ్రహం. పూణే సమీపాన ఉన్న ముల్షీపేట గ్రామం వద్ద మూలా, నీలానదుల సంగమ ప్రదేశంలో విద్యుదుత్పాదన లక్ష్యంతో 1919లో ఒక డ్యామ్ నిర్మాణానికి టాటా కంపెనీ పూనుకున్నది. ఈ ప్రాజెక్టు ప్రతిపాదనకు అంగీకరించిన బొంబాయి ప్రభుత్వం భూసేకరణకు భూస్వాధీన చట్టాన్ని ప్రయోగించడానికి నిర్ణయించింది. ఫలితంగా పదివేల మంది రైతులు నిర్వాసితులయ్యే ప్రమాదమేర్పడింది. వారు తమ భూములను అప్పగించడానికి తిరస్కరించారు. భూములను చట్టబద్ధంగా స్వాధీనం చేసుకోవడానికి ముందే ప్రాజెక్టు నిర్మాణ కార్యకలాపాలను ప్రారంభించేందుకు టాటాలకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. కోపోద్రిక్తులైన రైతులు కంపెనీ చేపట్టిన పనులను అడ్డుకున్నారు. ఒక అధికారి పిస్తోలుతో ఆందోళనకారులను బెదిరించాడు. రైతులు సాహసోపేతంగా ఎదురు తిరిగారు. ఉద్రిక్తతలు ఉపశమించినప్పటికీ ఆ ఘటనకు వార్తా పత్రికల్లో విశేష ప్రాధాన్యం లభించింది. తిలక్ పత్రిక 'కేసరి'లో దీనిపై సంపాదకీయం చదివిన వినాయక్ మహాదేవ్ భూస్కూటే అనే పాత్రికేయుడు, రాజకీయ కార్యకర్త ముల్షీపేటతో పాటు భూములు ముంపునకు గురికానున్న 54 గ్రామాలనూ సందర్శించి రైతులతో మాట్లాడారు. డ్యామ్‌కు వ్యతిరేకంగా సత్యాగ్రహోద్యమానికి సిద్ధం కావాలని ఆయన సూచించారు. తొలుత డ్యామ్ నిర్మాణానికి అనుమతినివ్వవద్దని కోరుతూ ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించారు. పాలకులు దిగిరాకపోవడంతో సత్యాగ్రహానికి రైతులు సంసిద్ధమయ్యారు. 1921 ఏప్రిల్ 16 నుంచి సత్యాగ్రహాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. సత్యాగ్రహోద్యమ మద్దతుదారులు కొంతమంది బొంబాయి వెళ్లి పాండురంగ మహాదేవ్ బాపట్‌ను కలుసుకుకున్నారు. పారిశ్రామికాభివృద్ధికి దోహదం చేసే ముల్షీ డ్యామ్ నిర్మాణాన్ని అడ్డుకోవడం మూర?త్వమని బాపట్ తొలుత భావించారు. అయితే సత్యాగ్రహ ప్రతిపాదకుల వాదనలతో ఆయన అంతిమంగా ఏకీభవించారు. ఇంగ్లాండ్‌లో మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో శిక్షణ పొందిన బాపట్, న్యాయబద్ధమైన పునరావాస హక్కుల కోసం దేశచరిత్రలో మొట్టమొదటిసారిగా డిమాండ్ చేస్తున్న రైతుల పక్షాన నిలిచేందుకు నిర్ణయించుకున్నారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా ముల్షీ డ్యామ్ లాంటి ప్రాజెక్టులను అమలుపరచవలసివచ్చినప్పుడు నిర్వాసితుల పునరావాసం పెద్ద సమస్య అవుతుందని కూడా ఆయన ఆనాడే చెప్పారు. 1921 ఏప్రిల్ 16న వందలాది రైతులు బాపట్ తదితరుల నాయకత్వంలో ప్రతిపాదిత డ్యామ్ నిర్మాణ ప్రదేశానికి ఊరేగింపుగా వెళ్లారు. పనులు నిలివేయాలని సత్యాగ్రహులు కోరారు. ఆందోళనకారులను చెదరగొట్టడానికి పోలీసులు వారిపై వేడినీళ్లను వెదజల్లారు. అయినా సత్యాగ్రహులు చలించలేదు. సత్యాగ్రహం పక్షం రోజులపాటు సాగింది. చివరకు ప్రాజెక్ట్ ఛీఫ్ ఇంజనీర్ సత్యాగ్రహులతో సంప్రదింపులు జరిపారు. ఆరు నెలల పాటు వేచి ఉండడానికి సత్యాగ్రహులు, అదేకాలంలో ప్రాజెక్టు పనులు నిలిపివేయడానికి టాటా కంపెనీ అధికారులు అంగీకరించారు. అయితే పౌడ్ నుంచి ముల్షీదాకా రైల్వే మార్గాన్ని నిర్మించేందుకు టాటా కంపెనీ పూనుకున్నది. బాపట్ వ్యతిరేకించారు. బాపట్ మొదలైన వారిని అరెస్ట్ చేసి ఆరునెలల పాటు జైలు శిక్ష విధించారు. 1922 మే 1న ముల్షీ సత్యాగ్రహం రెండో దశ ప్రారంభమయింది. జైలు నుంచి విడుదలయిన బాపట్ సత్యాగ్రహాన్ని ముమ్మరం చేశారు. ఈ దశలోనే ఆయన్ని ప్రజలు సేనాపతి (జనరల్) బాపట్‌గా పిలవడం ప్రారంభమయింది. స్త్రీలు సైతం పెద్ద సంఖ్యలో ఉద్యమంలో పాల్గొన్నారు. అనేక మంది జైళ్లకు వెళ్ళారు 1922 జూన్‌లో బాపట్‌తో సహా పలువురు సత్యాగ్రహులను అరెస్ట్ చేసి ఆరునెలలు జైలు శిక్ష విధించారు. 1923 ఫిబ్రవరిలో విడుదలైన బాపట్ సత్యాగ్రహాన్ని కొనసాగించేందుకు పూనుకున్నారు. అయితే టాటా కంపెనీతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ప్రభుత్వం బహిరంగపరిచింది. ఆ మేరకు ఎకరానికి రూ.500 నష్ట పరిహారం చెల్లించేందుకు ముల్షీపేటలో ఒక కార్యాలయాన్ని కూడా టాటా కంపెనీ ప్రారంభించింది. ఉద్యమానికి తొలుత మద్దతునిచ్చిన పెద్దలు, ప్రముఖులు క్రమంగా అనాసక్తిచూపడంతో ఉద్యమం నిలిచిపోయింది. నిర్వాసిత కుటుంబాల సమస్యలు మాత్రం నేటికీ కొనసాగుతున్నాయి!

# దామస్తాపూర్ లో పారిశుద్ధ్యం పనులు సక్రమంగా నిర్వహించాలి

## ఎయిమ్స్ హాస్పిటల్స్ లో అరుదైన కీళ్ళ మార్పిడి చికిత్స



మంచిర్యాల టౌన్, మే 28, ప్రజాపాలన : ఎయిమ్స్ హాస్పిటల్స్ లో అరుదైన కీళ్ళ మార్పిడి చికిత్స, ఆధునిక పద్దతిలో అరుదైన మోకాళ్ళ మార్పిడి విజయవంతంగా నిర్వహించినట్లు డాక్టర్ యెక్కన శ్రీనివాస్ తెలిపారు. చెన్నూర్ మండలానికి చెందిన కడవంటి లక్ష్మీ , వయస్సు 35 సంవత్సరాల మహిళకు చాలా కాలం నుండి కీళ్ళ వాతముచే మోకాళ్ళు అరుగుదల తో నడవలేని స్థితిలో చికిత్స కోసం హైదరాబాద్ లో కొన్ని కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్స కు నిరాకరించ గా చివరిగా మన మంచిర్యాల ఎయిమ్స్ డా? శ్రీనివాస్ యెగ్గన ను సంప్రదించగా ఆయన సలహా మేరకు ఆత్యాధునిక పద్ధతి లో మోకాళ్ళ కీళ్ళ మార్పిడి విజయవంతం చేశారు. మరుసటి రోజున సదరు మహిళ ను నడిపించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ బి పి, షుగర్, గుండె, కిడ్నీ, ఊపిరితిత్తులకు, సంబంధించిన సమస్యలు ఉన్న కూడా మోకాళ్ళ మార్పిడి చికిత్సలు చేసి విజయవంతం చేసినట్లు తెలిపారు. ఎయిమ్స్ వైద్యులు చేస్తున్న అరుదైన చికిత్సలకు సింగరేణి కార్మికులు,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 28 మే ప్రజాపాలన : దామస్తాపూర్ గ్రామంలో పారిశుద్ధ్యం పనులు సక్రమంగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం పై వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మర్పల్లి మండల పరిధిలోని దామస్తాపూర్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాదిరీగ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కళ్యాం జైపాల్ రెడ్డి సమక్షంలో జడ్పీటీసీ మధు, ఎంపిపి భట్టు లలిత రమేష్ లతో కలిసి వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లి''మీతో నేను''లి కార్యక్రమంలో భాగంగా లిదామస్తాపూర్, అనుబంధ గ్రామం దామస్తాపూర్ తండాలో ఉదయం 7:30 గంటల నుండి 11:30 గంటల వరకు వరకు పర్యటించారు. గ్రామంలో రోడ్లపై నీరు పారడం, మురుగు కాలువల తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం అన్నారు. దామస్తాపూర్ తండాలో త్రాగు నీటి ట్యాంకు శుభ్రం చేయడంలేదని, చెత్త సేకరణ చేయడం లేదని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. గ్రామ విధులు సక్రమంగా నిర్వహించాలని ఎమ్మెల్యే గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీశైలం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజు చెత్త సేకరణ చేసి, వారానికి ఒకరోజు మంచి నీటి ట్యాంకును శుభ్రం చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ పైపు లైన్ లీకేజీ సమస్యలు వెంటనే పరిస్కారం చేసి గేట్ వాల్వ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు చర్రలు తీయకుండా నీటిని వాడుకోవాలన్నారు. గ్రామంలో ఎక్కడ లికేజీలు లేకుండా మిషన్ భగీరథ నీటిని అందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో థర్డ్ వైర్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. దామస్తాపూర్ తండాలో లైట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ అందించాలంన్నారు. దామస్తాపూర్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఎనిమిది లక్షల రూపాయలు ఇస్తున్నట్టు హామీ ఇచ్చారు.

తెలంగాణ రాష్ట్రంలో ప్రతీ ఇంటికి సంక్షేమం : శనివారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లివహ ఇంటికి రండిలి కార్యక్రమంలో భాగంగా దామస్తాపూర్ గ్రామంలో లిలబ్ధిదారుల ఇంటింటికి స్వయంగా వెళ్లిలి వారికి మంజూరైన రూ. 8,00,928 విలువ గల 8 లికల్యాణ లక్ష్మిలి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కళ్యాం ఎల్లారెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు శివకుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ శాంతుకుమార్ యాదవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్ కుమార్ పాండే మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి మే 28 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాజ్ కుమార్ పాండే అనారోగ్యంతో మరణించగా శనివారం ఉదయం వారి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య . ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ , పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బొడ్డు నారాయణ , కౌన్సిలర్ గెల్లి రాజలింగు , టి ఆర్ ఎస్ నాయకులు మురుకురి చంద్రయ్య , కొమ్మెర లక్ష్మణ్, జిలకర వాసు , రేవెల్లీ విజయ్ ,పుల్లరి మోహన్ , తదితరులు పాల్గొన్నారు .అనంతరం పట్టణ నిత్యవసర వస్తువులు పంపిణీ డీలర్ల అసోసియేషన్ నాయకులు, ఎం, చంద్రయ్య, అంబాల ఓదేలు, ధామ్, తదితరులు శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏం, సూరి బాబు, బిజెపి నాయకులు, రేవెల్లి రాజలింగు, తేదేపా నాయకులు, మనీ రామ్ సింగ్, గద్దల నారాయణ, నామసాని సత్యనారాయణ, చింతల రమేష్, గంగాధర్ గౌడ్, బొల్లు మల్లయ్య, జీవరత్నం, పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్ సంజయ్, డాక్టర్,జానపాటి శరత్ బాబు, వై, ఉమామహేశ్వరరావు, వ్యాపార సంస్థలు అసోసియేషన్ ప్రతినిధి కొలిపాక శ్రీనివాస్, తదితరులు హాజరై ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక మార్వాడి స్మశాన వాటికలో, వారి సాంప్రదాయం ప్రకారం ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాండే బంధువులు, స్నేహితులు, వివిధ పార్టీల నాయకులు, డీలర్ అసోసియేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కంచుకోట ధారూర్ మండలం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల రఘువీరారెడ్డి



వికారాబాద్ బ్యూరో 28 మే ప్రజా పాలన : కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా తయారు చేయటానికి ప్రతి కార్యకర్త నడుం బిగించాలని ధారూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ళ రఘువీరా రడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు వేడుక వేదికలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 21 నుండి వచ్చే నెల 21 వరకు రాష్ట్ర వ్యాప్తంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించాలని సూచించారని పేర్కొన్నారు. అందులో భాగంగా మండలంలోని రచ్చబండ కార్యక్రమం ఈ నెల 31న మంగళవారం కుక్కింద, వచ్చే నెల జూన్ 1న బుధవారం నాగసమందర్ , జూన్ 2న గురువారం మున్నూరు సోమారం రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు గడ్డం ప్రసాద్ కుమార్ హాజరవుతారని తెలిపారు. మండలంలో టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పడకేసిందని విమర్శించారు. 6 నెలలలో దోర్నాల బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని చెప్పి 8 నెలలు గడుస్తున్నా ఇంకా పూర్తి కాలేదని దెప్పిపొడిచారు. దోర్నాల బ్రిడ్జి త్వరలో పూర్తి చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని ఒకరోజు ధారూర్ లో రచ్చబండలో పాల్గొనవలసిందిగా కోరాలని ఈ విషయాన్ని మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ని నాయకులు , కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాములు నాయకులు బుజ్జయ్య గౌడ్ రాజేందర్ బాబా ఖాన్ విజయభాస్కర్ రెడ్డి మల్లారెడ్డి హనుమయ్య లింగంపల్లి అశోక్ ముదిరాజ్ నారాయణరెడ్డి కిషోర్ గఫార్ లాల్ మహమ్మద్ బాల వర్ధన్ రెడ్డి సర్పంచ్ లు పాండునాయక్ అనిల్ ఎంపీటీసీ రవి హరి చంద్ అనంతరెడ్డి కావలి అంజయ్య నర్సింహారెడ్డి యాదయ్య విజయ్ బాబూమియా ప్రవీణ్ సుధాకర్ యాదవ్ వినయ్ యాదవ్ కమ్మరి రవీందర్ భూపాల్ వెంకట్ తాహిర్ హుస్సేన్ కుమ్మరి రాము తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన సుబ్బయ్య కుటుంబం: సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

లక్ష్మీ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నాయకులు



బోనకల్, మే 28 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ కార్యకర్త గుడిదే సుబ్బయ్య సతీమణి గుడిదే లక్ష్మీ మృతదేహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుడిదే సుబ్బయ్య కుటుంబం సిపిఐ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. వారు ఐదుగురు కుమారులు సిపిఐ పార్టీ లోనే ఉంటూ పార్టీ కార్యక్రమాలను, కర్తవ్యాలను తూచా తప్పకుండా పాటిస్తున్నారని కొనియాడారు. గుడిదే లక్ష్మి మరణం ఆ కుటుంబానికే కాకుండా పార్టీకి తీరనిలోటని అన్నారు. ఈ సందర్భంగా వారి కుమారులను ఓదార్చి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, తోట రామాంజనేయులు, బ్రాహ్మణపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు కొంగర రామారావు, సిపిఐ మండల నాయకులు పారుపల్లి నరసింహారావు, వంగాల నరసింహారావు, బ్రాహ్మణపల్లి శాఖ కార్యదర్శి మడుపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు కొంగర కృష్ణయ్య, ఏలూరు రమేష్, కాంగ్రెస్ నాయకులు వంగల రామారావు, గంగసాని రాఘవరావు,మాజీ సర్పంచ్ దామాల బాబు, తెరాస నాయకులు వంగాల కృష్ణ,వంగాల ప్రసాద్, గుడిదే భీమలింగం తదితరులు ఉన్నారు.

## మండలంలో ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు



బోనకల్, మే 28 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పలుచోట్ల అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంలోని పాత టిడిపి కార్యాలయం వద్ద తెలుగుదేశం మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ అధ్యక్షతన జండా ఆవిష్కరణ చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, అదేవిధంగాకేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రావినూతల గ్రామంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మైనేని రవికుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, మండల అధ్యక్షుడు,రావుట్ల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, మైనేని రవికుమార్ ,బానోతు శివల నాయక్ ,ఏసుపోగు నాగేశ్వరరావు, బండి రామారావు, చేబ్రోలు జనార్ధన్, మండెపూడి గోర్కె,చితిరాల వెంకటేశ్వర్లు,గొల్లపల్లి నాగ మల్లేశ్వరరావు,ఎన్. ఎస్.ఆర్. చౌదరి, వట్టికుండ నవీన్,ఈశ్వరయ్య, ఆలేటి చంద్రయ్య,తాటి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా:బి.ఆర్.అంబేడ్కర్ జన్మస్థల గ్రామాన్ని సందర్శించిన పుల్ల శంకర్ (పోలీస్ కానిస్టేబుల్)





హనుమకొండ జిల్లా, ప్రజాపాలన ప్రతినిధి : కమలాపూర్ మండల కేంద్ర పరిధిలోని అంబేడ్కర్ నగర్ కు చెందిన పుల్ల శంకర్ గారు కరీంనగర్ లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూ 2017 సంవత్సరం నుండి తనకు లభించిన రెస్ట్ సమయంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహాత్మా జ్యోతిబా పూలే దంపతులు ,భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా:బి.ఆర్.అంబేడ్కర్ దంపతులు మొదలగు మహనీయుల ఆలోచనలను వారి ఆశయాలను నిరంతరం అధ్యయనం చేస్తూ ఇతరులు కూడా మహనీయుల ఆలోచనలు,ఆశయాలు తెలుసుకొని వాటి ఆచరణకు కంకణబద్దులు కావాలని చాటి చెపుతున్నారు.తాను 2017 నుండి మహనీయుల గురించి అధ్యయనం చేస్తూ ఇతరులు కూడా అధ్యయనం చేయాలనే సంకల్పంతో మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు.. ఈ నేపథ్యంలో తాను 2021 సంవత్సరానికి సావిత్రిబాయి పూలే నేషనల్ ఎడ్యుకేషనల్ అవార్డ్ ను అందుకున్నారు. 2020 సంభవించిన సంభవించిన కరోనా మహమ్మారి బారిన పడకుండా పేద ప్రజలకు దాతల సహాయం తో ఫేస్ మాస్కులు హ్యాండ్ సానిటైజర్స్ బాటిల్స్ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది దురదృష్టవశాత్తు కరోనా వైరస్ బారిన పడి 14 రోజులు హోమ్ క్వారంటీన్ లో ఉండి సరైన పౌష్టికాహారం తీసుకునే ఆర్థిక స్తోమత లేని 55 మందికి పౌష్టికాహారం ను అందించడం జరిగింది. ఈ దేశంలోని ఎస్సీ, ఎస్టీ మైనారిటీ,అగ్ర కులాల్లో ఉన్న పేదల కోసం సర్వస్వం త్యాగం చేసిన మహనీయుల ఆలోచనలను,ఆశయాలను తాను స్వయంగా ఆచరణలో పెడుతూ ఇతరులు కూడా మహనీయుల ఆలోచనలను,ఆశయాలను ఆచరణలో పెట్టాలని బోధించడం జరుగుతుంది.

## డాక్టర్ ఎస్.చెల్లప్పకు భాగ్యరెడ్డి వర్మ జీవిత సాఫల్య పురస్కారం





హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి : ప్రముఖ రచయిత, కవి, అనువాదకులు, పూర్వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అదనపు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జాషువా గబ్బిలం కావ్యం తమిళంలోకి అనువదించిన డాక్టర్ ఎస్. చెల్లప్ప ఐఎఎస్ గారికి దక్షిణ భారత దళిత వైతాళికులు భాగ్యరెడ్డి వర్మ స్మారక జీవిత సాఫల్య పురస్కార ప్రదానం చేశారు. మే 22న హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్ నిర్వహించిన కార్యక్రమానికి అనివార్య కారణాల వల్ల హాజరు కాలేకపోయిన డాక్టర్ ఎస్. చెల్లప్పగారికి సంబంధిత నిర్వాహకులు మే 28న వారి ఇంటికి వెళ్లి అవార్డును ప్రదానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో అజయ్ గౌతం, జ్ఞాన ప్రకాష్, డి. బాల నరసింహ, గనుమల జ్ఞానేశ్వర్, డాక్టర్ చక్రపాణి , సంజీవరావు, ఇనుగాల భీమారావు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ చెల్లప్ప గారిని పుష్పగుచ్ఛం, అవార్డు, ప్రశంసా పత్రం, శాలువాలతో సత్కరించారు. అభినందన పూర్వకంగా ఆది హిందూ సోషల్ సర్వీసెస్ లీగ్ ప్రతినిధులను డాక్టర్ ఎస్ చెల్లప్ప సత్కరించి తన ప్రతిస్పందన పూర్వక్ పత్రాన్ని సమర్పించారు

## హైకోర్టు ఆర్డర్ బేఖాతర్, అక్రమ నిర్మాణాలు మళ్ళి షురు



బెల్లంపల్లి మే 28 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణం లోని సింగరేణి ఏరియా ఆసుపత్రి ముందుగల టకారియా నగర్లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను, హైకోర్టు ఆర్డర్ మేరకు రెండుసార్లు కూల్చివేసినా, అధికారుల ఉదాసీన వైఖరితో తిరిగి రాత్రి వేళల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, అట్టి నిర్మాణాలను హైకోర్టు ఆర్డర్ దృష్ట్యా వెంటనే నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ కు పంపిన విజ్ఞాపన పత్రంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెరుగు రామకృష్ణ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ, రెండు సార్లు అక్రమ నిర్మాణాలను తొలగించినప్పటికి, అవినీతి అధికారుల సహకారంతో రాత్రి వేళల్లో దొంగ చాటుగా నిర్మాణాలు చేస్తున్నారని, టకారియా నగర్ లో నాల్గు బిల్డింగ్ లు అక్రమ నిర్మాణాలు చేపడుతున్న, అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినప్పటికి, నిర్లక్ష్యంగా వ్యవహారిస్తిన్నారని, కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని ఈ అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. టి ఎస్, బి పాస్ చట్టం అనుమతులు లేక, కోర్ట్ వివాదం లో వున్నా, బిల్డింగుల నిర్మాణాలు ఎలా చేస్తారని, ఇవి 170 పి పి, ప్రభుత్వ స్థలాలని, గత3 సంవత్సరాలుగా, నామ మాత్రంగా తొలగిస్తున్నారే తప్ప, మనస్ఫూర్తిగా కూల్చడం లేదని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ ఈ అక్రమ నిర్మాణాలు పూర్తి గా తొలగించాలని, లేకపోతే తిరిగి హైకోర్టు దృష్టి కి తీసుకవెళతామని , ఆయన హెచ్చరించారు.

# మీ ఛాతీ నొప్పిని నిర్లక్ష్యం చేయకండి

### ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు శ్రీకాంత్ గౌడ్



వికారాబాద్ బ్యూరో 28 మే ప్రజా పాలన : మీ ఛాతీ నొప్పిని నిర్లక్ష్యం చేయవద్దని ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు. శనివారం మోమిన్పేట్ మండల కేంద్రంలో ది లైట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు తుప్ప ఆనంద్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ హైదరాబాద్ వారి సౌజన్యంతో నిర్వహించిన కార్డియాక్ ఉచిత క్యాంపుకు జడ్పీ చైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛాతీ నొప్పి గుండె వేగంగా కొట్టుకోవడం అలసట చెమటలు పట్టడం గుండెలో మంట శ్వాస ఆడకపోవడం కాళ్లలో వాపు పోస్ట్ హార్ట్ సర్జరీ లు వంటి వాటిని నిర్లక్ష్యం చేయరాదని హితవు పలికారు. జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు పేదల రోగులకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ది లైట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు తుప్ప ఆనంద్ మాట్లాడుతూ నా సొంత గ్రామం మోమిన్పేట్ లో ఉచిత కార్డియాక్ క్యాంపు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని కొనియాడారు.

ఎంత ఎదిగినా పుట్టిన ఊరు మేలు మరువరాదని గుర్తు చేశారు. గుండెజబ్బుల చికిత్సకు పరీక్షలకు ఎంతో డబ్బు ఖర్చు చేయవలసి ఉంటుందని పేర్కొన్నారు. ఉచిత క్యాంపు ను సుమారు 200 మంది వరకు సద్వినియోగం చేసుకొని గుండెకు సంబంధించిన పరీక్షలు చేయించుకున్నారని వివరించారు. గుండె చికిత్సకు బయట ఆస్పత్రుల్లో పరీక్షలు నిర్వహించుకుంటే సుమారుగా పది వేల రూపాయల వరకు ఖర్చు అవుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ విజయ్ కుమార్, మేకవనం పల్లి సొసైటీ చైర్మన్ పట్లోళ్ళ అంజిరెడ్డి, సర్పంచులు అంజయ్య, మాణయ్య, శశిధర్ రెడ్డి, రాజు, శేఖర్, బల్కయ్య, స్థానిక నేతలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా నూతన భవననిర్మాణాలను చేపట్టవద్దు: మునిసిపల్ అధికారులు



రాయికల్, మే 28 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ పట్టణంలో మునిసిపల్ అనుమతులు లేకుండా అక్రమ భవన నిర్మాణాలపై చర్యలు తీసుకొని పిల్లర్లక త్రవ్విన గుంతలను మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసిపూడ్చడం జరిగిందని కమిషనర్ తెలిపారు. రాయికల్ పట్టణంలోఎవరైనా నూతనభవన నిర్మాణాలను చేయదలుచుకున్నవారు తప్పకుండా పురపాలక సంఘంయొక్క అనుమతులు తీసుకోవాలని,లేనిచో ఇటువంటి పరిస్థితి వస్తుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి రమ్య తదితరులు పాల్గొన్నారు.

## తాట్లవాయి గ్రామంలో అంతర్జాతీయ మహిళా ఋతుస్రావ పరిశుభ్రత దినోత్సవం




రాయికల్, మే 28 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ మండలంతాట్లవాయి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో అంతర్జాతీయ మహిళా ఋతుస్రావ పరిశుభ్రత దినోత్సవ కార్యక్రమమును జె.డి.వి.ఎస్. సఖిజగిత్యాల ఆధ్వర్యాన గ్రామ సర్పంచ్ రాగిసాగరికశ్రీనివాస్ గ్రామ మహిళలకు అవగాహనకార్యక్రమం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ రాగిసాగరిక మాట్లాడుతూ మహిళలు నెలసరి సమయంలో వ్యక్తిగత శుభ్రత, సానిటరీనాప్కిన్లవాడకం, వాటితర్వాత వ్యర్థాల నిర్వహణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జె.డి.వి. ఎస్.సభ్యులు భూమిరెడ్డి శానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, గ్రామ ఉపసర్పంచ్ వెంకటేష్, వార్డ్ మెంబర్ జయ,అంగన్వాడీటీచర్ పద్మ, ఆశకార్యకర్త లావణ్య,తదితరులు పాల్గొన్నారు.

## మేకవనంపల్లి పిఎసిఎస్ లో రాయితీ జనుము విత్తనాలు పంపిణీ

### మేకవనంపల్లి పిఎసిఎస్ చైర్మన్ పట్లోళ్ల అంజి రెడ్డి



వికారాబాద్ బ్యూరో 28 మే ప్రజా పాలన : సేంద్రియ ఎరువులతో పంట దిగుబడులు అధికంగా వస్తాయని మేకవనంపల్లి పిఎసిఎస్ చైర్మన్ పట్లోళ్ల అంజి రెడ్డి సూచించారు. శనివారం మోమిన్పేట్ మండల పరిధిలోని మేకవనంపల్లి గ్రామంలో రైతులకు జనుము విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేకవనంపల్లి కార్యాలయానికి 125 క్వింటాళ్ల జనుము విత్తనాల బస్తాలు వచ్చాయని పేర్కొన్నారు. రైతుల అవసరాన్ని బట్టి జనుము బస్తాలు పంపిణీ చేస్తామని వివరించారు. జనుము విత్తనాలు విత్తుకుంటే భూమి సారవంతమై అవుతుందని సూచించారు. భూ సారం వృద్ధి చెందితే పంట దిగుబడులు అధికంగా ఉంటాయని స్పష్టం చేశారు. 40 రోజుల తర్వాత ఏ పంట అయినా వేసుకోవచ్చని వెల్లడించారు. వరి పంట వేసుకుంటే మిగిలిన పంటల కంటే అధికంగా దిగుబడి వస్తుందని తెలిపారు. సుమారు పది మంది రైతులకు జన్మ విత్తనాల సంచులను పంపిణీ చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఈఓ బాలకృష్ణ, ఏఈవో చంద్రిక, సిబ్బంది జహాంగిర్ సంఘ సభ్యులు, సంబంధిత ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చలో కొత్తగూడెం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### ఐ ఎఫ్ టి యు నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్




బెల్లంపల్లి మే 28 ప్రజా పాలన ప్రతినిధి: ఈ నెల 30,న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు చేయతలపెట్టిన సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ధర్నా ను జయప్రదం చేయాలని ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక సింగరేణి డిప్యూటీ జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన ద్వారా సమావేశంలో ఆయన మాట్లాడారు.సింగరేణి యాజమాన్యం సింగరేణి కార్మికుల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నది. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల శ్రమతో ఉత్పత్తి, ఉత్పాదకత, లాభాలు ఆర్జిస్తు, వారి శ్రమను గౌరవించ కుండా, వేతనాలు పెంచకుండా, బానిసల్లాగ వాడుకుంటున్నదని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు,మొదటి కేటగిరి వేతనం, పర్మినెంటు, గ్రాట్యుటీ సౌకర్యం, ఉద్యోగ భద్రత, లాంటి చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని, జనవరి లో సింగరేణి యాజమాన్యానికి డిమాండ్ నోటీసు ఇవ్వగా ఏప్రిల్ లో చర్చలు జరిపి పరిష్కరిం చుకుందాం అని ,. ఇప్పటివరకు దాటవేత ధోరణి ప్రదర్శిస్తుందని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం మే 31 వ తారీఖున జరుగు చర్చలకు సంపూర్ణంగా అగ్రిమెంట్ చేసుకునేలా సిద్ధపడి రావాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి సీ డబ్ల్యు యు, డివిజన్ నాయకులు రాములు, శ్యామ్, లచ్చన్న, రమేష్, రవి, పురుషోత్తం, అబ్దుల్లా, మేస్త్రి రాములు, సంతోష్, పవన్, వెంకటేష్, వినోద్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ డిక్లకరేషన్ పోస్టర్ ఆవిష్కరణ



జన్నారం రూరల్, మే 28, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతలపల్లి గ్రామం రచ్చబండ కార్యక్రమం ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ వినోద్ నాయక్ వరంగల్ డిక్లకరేషన్ పోస్టర్ ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా శనివారం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే పరిపాలన వచ్చిక వరంగల్ డిక్లరేషన్ లో చెప్పినట్టు వరి కి క్వింటల్ ఇరువై ఐదువందల రూపాయలు ఇచ్చి రైతుల నుంచి వరి కోనుగోలు ప్రభుత్వమే కొంటుందని హామీ ఇచ్చారు ఈ సందర్బంగా రైతులు హర్షం వ్యక్తం చేసారు, యాసంగి పంటలో కెసిఆర్ మాటలు సన్న రకం నరి దాన్యం వేసుకున్న వాళ్ళు క్లిష్టమైన పరిస్థితి ఎదురుకోవాలసినాదిగా మారిందని రైతులు వాపోయారు, ప్రభుత్వం సన్నాపు, దోడ్డు రకాల వరి దాన్యం ఒకేసారి కొనాలని కాంగ్రెస్ నాయకులు, రైతులు డిమాండ్ చేసారు, లేని యెడల తెరాస నాయకులను గ్రామాల్లో అడ్డుకుంటమని హేచ్చరించారు , ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు ప్రభుదాస్, ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు ఇందయ్యా,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సయ్య, నాయకులు ముదేల్లా సత్తన్న, రాజురీ శేఖర్, గాజుల రమేష్, బైరి తిరుపతి,పంబాల రమేష్, రాజురీ నాగేష్, మధునూరి శ్రీను, పంజలా సురేష్, బిలకూరి సత్తన్న,,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| సాయికృష్ణ | - | వైరా | - | 9951486635 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9848236015 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| కోట శివకుమార్ | - | లక్సెట్టిపేట | - | 9849451367 |


## కమిటీ నిర్మాణాలతో నే పార్టీ బలోపేతం



ఇబ్రహీంపట్నం మే 28 ప్రజాపాలన ప్రతినిధి : తుర్కయంజల్ మున్సిపాలిటీ అధ్యక్షులు వదిగల బాబు అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన రాష్ట్ర కార్యదర్శి కంధికంటి విజయకుమార్ మాట్లాడుతూ డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారి త్యాగం వెలకట్ట లేనిదని,తక్కువ బడ్జెట్ తో నడిచే గురుకులాల్లో నే అద్భుతాలు సృష్టించారని, పార్టీలో చేరినప్పటి నుండి తన ప్రశ్నల ద్వారా ప్రభుత్వం పై గట్టి పోరాటం చేస్తున్నారు అన్నారు. కమిటీ లు పూర్తి చేసి పార్టీ నీ బలోపేతం చేయాలని బీఎస్పీ పార్టీ నీ అధికారం లోకి తీసుకు రావడానికి అందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జంతుక సైదులు ని తుర్క యాంజల్ మున్సిపాలిటీ కార్యదర్శి గా నియమించారు. ఈ కార్య క్రమంలో మున్సిపాలిటీ ఉప అధ్యక్షులు మేతరి కుమార్ గారు,ప్రధాన కార్య దర్శి యడవల్లి శ్యామ్ గారు, తోర్రుర్ సెక్టార్ అధ్యక్షులు డప్పు గోవర్ధన్ , తుర్కయంజల్ 10వార్డ్ అధ్యక్షులు మేతరి శ్రీకాంత్ , 2వార్డ్ అధ్యక్షులు ఏర్పుల రవి కుమార్ ,17వార్డ్ అధ్యక్షులు శివ .

## 25 మంది మహిళలకు కుట్టుమిషన్లు అందజేత..



ఖమ్మం, మే 28 (ప్రజాపాలన న్యూస్): ఖమ్మంజిల్లా బోనకల్లు మండలంలోని సీతంపేట గ్రామంలో జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న లబ్దిదారులకు డిస్ట్రిక్ట్ యన్ ఐ ఆర్ ఫౌండేషన్ బయ్యాన బాబు ఆర్థిక సహాయంతో 25మంది మహిళలకు కుట్టు మిషన్ లు శనివారం పంపిణీ చేశారు. వీటిని జేఎస్ఎస్ ఖమ్మంజిల్లా డైరెక్టర్ వై. రాధాకృష్ణ, చైర్మన్ బయ్యాన బాబు చేతులమీదగా లబ్ధిదారులకు కుట్టు మిషన్ లతోపాటు సర్టిఫికెట్స్ అందించారు. ఈ సందర్భంగా మహిళమండలి అధ్యక్షులు షేక్. రజియ, డైరెక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో ఎదగాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అన్నిరంగాలలో ముందడుగు వేయాలని సూచించారు. శ్రీసిటీ అధినేత ద్వారా ఇంతపెద్ద మొత్తంలో సహాయం అందించిన డిస్ట్రిక్ట్ యన్ ఆర్ ఐ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జె యస్ యస్ స్టాఫ్,రిశోర్స్ పర్సన్స్ కవిత, జాస్మిన్, కిరున్నిసా బేగం, వైష్ణవి మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బుచ్చిరెడ్డిపాలెంనక్కల గరువు లో వైకుంఠదామాన్ని ప్రారంబించిన జిల్లా పరిషత్ చైర్మన్



మధిర మే 28 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలో శనివారం నాడు బుచ్చిరెడ్డిపాలెం లోనిర్మించిన వైకుంఠదామాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరావు ప్రారంభించారు. దీంతోపాటు గ్రామంలో కొత్తగా నిర్మించే సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మునగా వెంకట్రావమ్మా,మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, రైతుబంధు మండల కన్వీనర్ చావా వేణు,ఆత్మకమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, వీరబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్నదానాన్ని ప్రారంభించిన కూచిపూడి వెంకటేశ్వరరావు..



తల్లాడ, మే 28 (ప్రజాపాలన న్యూస్): తెదేపా వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలను తల్లాడ మండల పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరావు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, దుండేటి వీరారెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మూకర ప్రసాదు, సరికొండ వీరంరాజు, పొట్టేటి బ్రహ్మారెడ్డి, సరికొండ శ్రీనివాసరాజు, పరుచూరి కృష్ణ, కొమ్మినేని వెంకటేశ్వరరావు, దుగ్గినేని వెంకటయ్య, రామయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎన్.రాములు

## ధర్మపురి పయనం

**ఆత్మీయులుగా కనపర్తి సోదరులు:**

కనపర్తి లక్ష్మీకాంతం, సత్యనారాయణల తమ్ముడు ప్రభాకర్‌కి కాస్త పోలియో అనుకుంటాను. వారి చెల్లెలు వరలక్ష్మి జగిత్యాలకు ఇచ్చారు. లక్ష్మీకాంతం ఇంట్లో వాళ్ల నాన్న బంగారం పని చేసేవాడు. వాళ్ల అమ్మ ఎప్పుడూ పొయ్యిదగ్గరే ఉండేది. ఇల్లంతా ఎప్పుడూ పొగతో నిండి ఉండేది. ఇటు బంగారం పనివద్ద పొగ. ఇంట్లో పొగ కలిసి ఇల్లు పొగ చూరుతుండేది. వాళ్ల అమ్మ కల్లు ఏళ్ల తరబడి వంట చేసి చేసి పొగలో మునిగి తేలకల్లు అయ్యాయి. చాయ, వంటలు, టిఫిన్లు, ఉమ్మడి కుటుంబం అమ్మకు తీరిక ఉండేది కాదు.

వాళ్ల ఇంటికెదురుగా సందిలో చాకలివాల్ల కొట్టం ఖాళీగా ఉందని చెప్తే అందులోకి మారాను. ఐదు గుంటల స్థలంలో ఒక గది, ఒక వరండా. బెంగుళూరు గూనతో చక్కగా కట్టిన కొత్త ఇల్లు. చుట్టూ ప్రహరీ గోడ. ఒక పెద్ద డోరు. చాకలివాల్లు చాలా చక్కగా కట్టుకున్నారు. ఆ ఇల్లు చాలా ప్రశాంతంగా ఉంటుంది. కనపర్తి లక్ష్మీకాంతం, సత్యనారాయణ నాతోపాటు మా ఇంట్లోనే స్టడీ చేసేవాళ్లం. వారి షాపులు ఒకరు కూర్చుంటే మరొకరు కొంత స్టడీ చేసేవారు. జగిత్యాలనుండి, హైదరాబాద్ నుండి హోల్‌సేల్ షాపులనుండి సరుకులు తెప్పించేవారు.

కనపర్తి లక్ష్మీకాంతం మంచి ఆర్టిస్టు. బొమ్మలు వేసేవాడు. ఇళ్లకు రంగులు తీనెలు తీర్చిదిద్దేవాడు. ఒక అట్టకు డిజైన్ కత్తిరించి గోడలకు మూరెడెత్తున ఆ డిజైన్ ప్రింట్ చేసేవాళ్లం. ఇద్దరం కలిసి ఇళ్లకు ఇలా డిజైన్లు చేసేవాళ్లం. కొత్తగా ఇంటికి సున్నాలు వేసినప్పుడు దర్వాజలకు పాలిష్ వేయడం, గడపలకు పసుపురంగు పాలిష్ వేసి ముగ్గులు డిజైన్ చేయడం, వాకిట్లో పెయింటింగ్‌తో ముగ్గులు వేయడం చాలా అందంగా చేసేవాడు. నేను సహకరించేవాడిని.

**తప్పిపోయిన గొర్రెపిల్ల:**

డైలీ పేపర్లు ఊరంతా తిరిగి డిస్ట్రిబ్యూట్ చేసి ఇంటికి వచ్చి వంట చేసుకునేవాడిని. పొయ్యిల కట్టెలతోటే వంట. వత్తుల గ్యాస్ స్టౌవ్‌తో చాలా లేట్ అయ్యేది. ఓరోజు సాయంత్రం పేపర్లు పంచి ఇంటికి చేరేసరికి మా ఇంట్లో ఒక గొర్రెపిల్ల కనపడింది. గొర్రెలమంద సాయంత్రం అటుగా వెళ్లిపోయినట్టుంది. ఈ గొర్రెపిల్ల మేస్తూ మేస్తూ మా ఇంటి ప్రహరీ గోడలో ఉండిపోయింది. తప్పిపోయిన గొర్రెను అటూ ఇటూ వెతికి మందలో కలపాలని చూశాము. గొర్రెలమంద ఎక్కడా కనిపించలేదు. అలా గొర్రె మా ప్రహరీ గోడలోనే ఉండిపోయింది. దాన్ని పెంచడం, పోషించడం, గారాబం చేయడంతో అది పెంచుకునే కుక్కపిల్లలా మాలిమి అయిపోయింది. నేను ఇంటిలోకి రాగానే కుక్కపిల్లలా ప్రేమగా దగ్గరకు వచ్చేది. మురికి చూసేది. అలా తప్పిపోయిన గొర్రెపిల్ల లక్ష్మీకాంతం, సత్యనారాయణతోపాటు మాకు ఇంటి సభ్యురాలైపోయింది. ఒకరోజు ఆ ఇంటి ఓనరు చాకలివాళ్లు కందిపెరడు తెంపి కందిపొరకను ఆ ప్రహరీ గోడలో మండె పెట్టారు. నేను రాత్రి కాలేజీకి వెళ్లి వచ్చేసరికి గొర్రెపిల్ల తాడు తెంపుకుంది. ఆ కందికాయను గబగబా తిన్నట్టుంది. కడుపు నొప్పితో ఆయాసపడుతున్నది. దాన్ని కడుపు ఉబ్బిపోయింది. చాలా బాదేసింది. లక్ష్మీకాంతం, నేను, సత్యనారాయణ కలిసి రాత్రంతా చైత్యోపచారాలు చేశాము. గొంగడితో రుద్దితే కడుపునొప్పి తగ్గుతుందంటే గొంగడితో రుద్దాము. ఎంతకూ దాని కడుపునొప్పి తగ్గకపోగా, ముక్కులోంచి, నోట్లోంచి నురగ రావడం మొదలైంది. ఒకరాత్రి దాన్ని తీసుకొని సైకిల్‌మీద పశువుల డాక్టర్ దగ్గరికి పట్టుకుపోయాము. పశువుల డాక్టర్ ఏవో మందులు ఇచ్చాడు.

ఆ రాత్రంతా మేమెవరము నిద్రపోలేదు. సుమారు నాలుగు గంటల వేకువజామున గొర్రెపిల్ల శ్వాస పీల్చడం కష్టమై తుదిశ్వాస విడిచింది. కన్నీళ్లు ఆగలేదు. అది చనిపోయిన విషయం బంధుమిత్రులకు తెలిపాము. దాన్ని తీసుకొని వెళ్లి కోసి మాంసం వండుకున్నారు. నన్ను తినమన్నారు. నేను వాటికి దూరంగా ఉండిపోయాను. నాకు ఇప్పటికీ ఆ గొర్రెపిల్ల, అదిచేసే గారాబం కలల్లో కదలాడుతుంది. చిన్నప్పుడు పెంచిన కోళ్లు బడినుంచి రాగానే కాళ్ల చుట్టూత కొక్కురు కొక్కురు అంటూ గారాబంగా తిరిగేవి. వాటికి విత్తులు వేసేవాడిని. ఆ తర్వాత ఈ గొర్రెపిల్ల అలివి అయింది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# ఎన్టీఆర్ స్ఫూర్తితోనే కేసీఆర్ పనిచేస్తున్నారు

**ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో కమల్ రాజు, కొండబాల**



మధిర రూరల్ మే 28 ప్రజా పాలన ప్రతినిధితెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పోరాడిన స్వర్గీయ నందమూరి తారక రామారావుని స్ఫూర్తిగా తీసుకొని, రాష్ట్రాల హక్కుల కోసం తెలంగాణ ఆత్మ ఆత్మగౌరవం కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కేంద్ర ప్రభుత్వంపై పోరాటం మొదలు పెట్టారని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం రైల్వే గేట్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు టిఆర్ఎస్ జిల్లా నాయకులు కౌన్సిలర్ మల్లాది వాసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలుగు వారి ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసిందన్నారు. దీనిని గ్రహించిన ఎన్టీ రామారావు తెలుగువారి ఆత్మాభిమానాన్ని కాపాడేందుకు ఇతర పార్టీ నాయకులను ఐక్యం చేసి నేషనల్ ఫ్రంట్ ను స్థాపించి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేశారన్నారు. ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కూడా తెలంగాణ హక్కులను కాల రాస్తుందని వారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రాలకు న్యాయంగా రావాల్సిన నిధులను ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరిస్తుందని, దీనికి నిరసనగా ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వంపై పోరాటాన్ని మొదలపెట్టి ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులతో పాటు మాజీ ఉప ప్రధాని దేవేగౌడను కలవడం జరిగిందన్నారు. కేంద్రంపై గతంలో ఎన్టీఆర్ చేసిన పోరాట స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం ఎన్టీఆర్ ఘాట్ ను సందర్శించడం జరిగిందని వారు పేర్కొన్నారు. సమాజమే దేవాలయం పేద ప్రజలే దేవుళ్ళుగా భావించిన స్వర్గీయ ఎన్టీఆర్ చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరరావు ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు వైవి అప్పారావు మిషన్ భగీరథ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జల్లేపల్లి బాబురావు తదితరులు పాల్గొన్నారు.


## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కమల్ రాజు



మధిర రూరల్ మే 28 ప్రజా పాలన ప్రతినిధి జిల్లా పరిషత్ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. శనివారం మండలంలోని వెంకటాపురం బుచ్చిరెడ్డిపాలెం గ్రామాల్లో జిల్లా పరిషత్ నిధులతో నిర్మించబోయే సిమెంట్ రోడ్లకు కాజీ పురం గ్రామం లో కల్వర్టు నిర్మాణానికి రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిధుల నుండి మధిర నియోజకవర్గంలో పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా పరిషత్ నిధుల నుండి గ్రామాల్లో ప్రధానంగా సిమెంట్ రోడ్లు నిర్మాణం, దళితుల స్మశాన వాటికలను అభివృద్ధి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత టిఆర్ఎస్ పాలన లోనే మధిర నియోజక వర్గం అభివృద్ధి సాధించిందని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు అంతర్గత రోడ్ల నిర్మాణం, లింక్ రోడ్ల పునరుద్ధరణ తో పాటు అనేక అభివృద్ధి పనులు ముమ్మరంగా కొన సాగుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరరావు ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు మండల కో ఆప్షన్ సభ్యులు అహ్మద్ అలీ చావా వేణు సర్పంచ్ ఫర్జాన బేగం తదితరులు పాల్గొన్నారు.

## మెగా లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి

మధిర మే 28 ప్రజా పాలన ప్రతినిధి దేశ వ్యాప్తంగా జూన్ 26న నిర్వహిస్తున్న మెగా జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని మధిర కోర్టు జూనియర్ సివిల్ జడ్జి డి.ధీరజ్ కుమార్ కోరారు శనివారం మధిర కోర్టులో మెగా లోక్ అదాలత్ పై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ కుమార్ మాట్లాడుతూ పోలీసులు, న్యాయవాదులు అందరూ మెగా లోక్ అదాలత్ కు సహకరించి సాధ్యమైనన్ని ఎక్కువ కేసులు పరిష్కారం కావటానికి తోడ్పడాలని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సన్నాహక సమావేశంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి నాగలక్ష్మి, భద్రయ్య మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓ. మురళి ట్రైనీ ఐపీఎస్ సంకీర్త్ అన్ని పోలీస్ స్టేషన్లో సంబంధించి సబ్ ఇన్స్పెక్టర్లు , వైరా ఎక్సైజ్ సీఐ రమ్య రెడ్డి సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, కాపూరి రమేష్, సతీష్ సూపరింటెండెంట్ వెంకన్న, స్వప్న లీగల్ సెల్ బాధ్యులు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మానసిక దివ్యాంగుల సేవాసదనములో అన్నదానం



మధిర మే 28 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శనివారం నాడుమధిర వాస్తవ్యులు ప్రముఖ సంఘ సేవకులు శ్రీ లికోమటిడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డాక్టర్ వసంతమ్మగారి సేవాసదనము మానసిక దివ్యాంగ ప్రత్యేక పాఠశాలలోజయంతివేడుకలుతెలుగువారి గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించిన విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు శ్రీ లినందమూరి తారక రామారావుది శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారుఈ కార్యక్రమానికి లికమ్మ సంఘం నాయకులుచెరుకూరి నాగార్జున పుతుంబక కృష్ణ ప్రసాద్ గడ్డం రమేష్ మేడ వెంకటేశ్వర్లు కాకతీయ కమ్మ సామాజిక వారుమాట్లాడుతూ తెలుగు జాతి కీర్తిని నలుదిక్కుల వ్యాపింపజేసిన మహోన్నతుడు రాజకీయాలకు వన్నెతెచ్చిన మహా నాయకుడు ఈ తరానికి ఆదర్శప్రాయుడు మన నందమూరి తారక రామారావు కి శత జయంతి శుభాకాంక్షలు జరుపుకోవడం మనకు ఎంతో గర్వకారణం అనంతరం లిసేవా సదనం కేర్ టేకర్ కుమార్ కు మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ నిస్సి హరిణికి చిరు సత్కారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్నేహ ప్రజా పాలన విలేఖరి పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్ ఆదరణ ఫౌండేషన్ చైర్మన్ నిస్సి హరిని కొమటిడి సాయి భరత్ కొంక నరసింహారావు సేవా సదనము నారి కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## అన్ని దానాల కంటే అన్నదానం మిన్న



మధిర రూరల్ 28 మే ప్రజా పాలన ప్రతినిధి :మున్సిపాలిటీ పరిధిలో శనివారం నాడు అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని ఆర్యవైశ్య సంఘం నాయకులు స్వామి సతీష్ కపిలవాయి జగన్ మోహన్ రావు తూములూరి ఉపేందర్ పేర్కొన్నారు. శనివారం వర్తక సంఘం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద దాతలు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చే విధంగా ప్రతి శనివారం వర్తక సంఘం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద దాతల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమంలో పాల్గొనాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఆడంబరాలకు మితిమీరి ఖర్చులు చేయకుండా పేదల ఆకలి తీర్చే విధంగా అన్నదానాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



మధిర మే 28 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో శనివారం నాడురోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన శనివారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో మాటూరు క్రాస్ రోడ్ వద్ద చోటు చేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం కృష్ణాజిల్లా, గంపలగూడెం మండలం, పేనుగొలను గ్రామానికి చెందిన పులిబండ్ల ధనలక్ష్మి 42మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. భర్త రంగారావుతో కలిసి ద్విచక్ర వాహనంపై తెల్లవారుజామున సుమారు ఐదు గంటల సమయంలో పెనుగోలను గ్రామం నుండి మధిర మండలం మునగాల గ్రామానికి సర్పే మంత్రం నిమిత్తం వెళ్తుండగా మాటూర్ క్రాస్ రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న గేదె ను ఢీకొనడంతో ధనలక్ష్మి తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. భర్త రంగారావు తీవ్ర గాయాలు కావడంతో మధిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ఎన్టీఆర్ శయంతి వేడుకలు



వైరా, ప్రజాపాలన ప్రతినిధి : తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుదిశలా ప్రఖ్యాతి గాంచినపరిమళాలను ఈ రోజు కూడా అందరి మదిలోవెలుగుతున్న నట కీర్తి విశ్వవిఖ్యాత నట సార్వభౌమ కిర్తిశేషులు అన్న నందమూరి తారక రామారావు గారు 99వ శతజయంతి పండుగను యావత్ దేశంలోనే కాకుండా అమెరికా కెనడా ఆస్ట్రేలియా లో సైతం జరుపుకుంటున్న విషయం మనందరం చూసాం ఈ కార్యక్రమం లో వైరా మండల అధ్యక్షులు చెరుకూరి చలపతి రావు తెలుగుదేశం పార్టీ జండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం వైరా పట్టణ అధ్యక్షులు కిలారు సురేంద్ర ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహాల వద్దకు కార్యకర్తల తో పాదయాత్ర గా వెళ్లి పూల మాలలు వేశారు అనంతరం తెలుగుదేశం పార్టీ ఆఫీస్ లో కేక్ కట్ చేసి ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకను ఒక పండగల జరుపుకున్నారు ఈ కార్యక్రమం లో రైతు సంఘ అధ్యక్షులు మోతుకూరి వెంకటేశ్వరావు, మహిళా అధ్యక్షురాలు చావా ఉషరాణి, లింగామా, మండల నాయకులు పుల్లయ్య, కోడెదాసు, బిళ్ళ నరసింహరావు, యేసు, నరసింహరావు చావా నారాయణరావు, చింతల శ్రీనివాసరావు, మేదరమెట్ల పూర్ణ చంద్రరావు,తెలుగుయువత అధ్యక్షులు నూకవరపు అయ్యప్ప చౌదరి,హరి రమేష్, అప్పారావు, మాదినేని రామారావు, నల్లమోతు రామారావు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారం తో పోల్కంపల్లి మరింత అభివృద్ధి



ఇబ్రహీంపట్నం, ప్రజాపాలన ప్రతినిధి : గ్రామంలో మౌలిక వసతులు కల్పనకు తాము కృషి చేయనున్నట్లు సర్పంచ్ చెరుకూరి అండాలుగిరి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోల్కంపల్లిలో ఎంపీటీసీ చెరుకూరి మంగ రవీందర్,ఉపసర్పంచ్ కొమ్మిడి జంగారెడ్డిలతో కలసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాన్ని దశల వారీగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే త్రాగునీరు, అంతర్గత మురుగునీటి, వీధి దీపాల సమస్యలను పరిష్కరించినట్లుగా తెలిపారు.రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు ఏ కార్యక్రమంలో వార్డు సభ్యులు శేషిరేఖ, స్వరూప,బాలకిషన్,బాలమని, శోభ యాదగిరి రెడ్డి,,మల్లమ్మ, మహేందర్ రెడ్డి, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ హిట్ మూవీ సీక్వెల్ డబ్బింగ్ పూర్తి





ఎనిమిది సంవత్సరాల క్రితం తమిళంలో వచ్చిన పిసాసు సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. హర్రర్.. థ్రిల్లర్ ఎలిమెంట్స్ తో పిసాసు అన్ని వర్గాల ప్రేక్షకులను ఆ సమయంలో అలరించిన విషయం తెల్సిందే. ఇన్నేళ్ల తర్వాత ఆ సినిమాకు సీక్వెల్ ను రూపొందించారు. పిసాసు 2 అనే టైటిల్ తో రూపొందిన ఈ సినిమాను కేవలం తమిళంలో మాత్రమే కాకుండా ఇతర భాషల్లో కూడా విడుదల చేయబోతున్నారు. పిసాసు 2 ను తెలుగు లో పిశాచి 2 అనే టైటిల్ తో విడుదల చేయబోతున్నారు. తెలుగు లో ఈ సినిమా డబ్బింగ్ రైట్స్ దక్కించుకుని దిల్ రాజు విడుదల చేయబోతున్నాడు. తప్పకుండా అన్ని వర్గాల వారిని ఈ సినిమా ఆకట్టుకుంటుందనే నమ్మకం తో యూనిట్ సభ్యులు ఉన్నారు. పిసాసు 2 సినిమా షూటింగ్ ను గత ఏడాదే ముగించాల్సి ఉన్నా కూడా కరోనా వల్ల ఆలస్యం అయ్యిందన్నారు. ఎట్టకేలకు షూటింగ్ పూర్తి చేయడంతో పాటు డబ్బింగ్ కార్యక్రమాలు కూడా పూర్తి అయ్యాయి. ఈ సినిమా లో కీలక పాత్రను విజయ్ సేతుపతి చేస్తున్నాడు. ఆయన తాజాగా తన పాత్రకు డబ్బింగ్ పూర్తి చేసినట్లుగా చెప్పుకొచ్చాడు. యూనిట్ సభ్యులు ఆ విషయాన్ని స్వయంగా పోస్టర్ విడుదల చేసి మరీ క్లారిటీ ఇచ్చారు. ఇతర యూనిట్ సభ్యులు కూడా దాదాపుగా డబ్బింగ్ పూర్తి చేశారు. పిశాచి 2 ను మైస్కిన్ దర్శకత్వంలో టి మురుగనాధమ్ నిర్మించాడు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ స్పీడ్ గా జరుగుతున్న ఈ సినిమా ను త్వరలో విడుదల చేయబోతున్నారు. ఈ సినిమాలో విజయ్ సేతుపతి చిన్న పాత్రలో కనిపించినా కూడా మంచి వెయిట్ ఉన్న పాత్ర అన్నట్లుగా యూనిట్ సభ్యులు చెబుతున్నారు. కమల్ హాసన్ విక్రమ్ సినిలో విజయ్ సేతుపతి పాత్ర ఏమాత్రం తగ్గకుండా ఉంటుంది. విక్రమ్ సినిమా తర్వాత ఖచ్చితంగా విజయ్ సేతుపతి స్థాయి పెరుగుతుంది. అందుకే పిసాసు 2 సినిమా లో విజయ్ సేతుపతి ఉండటం వల్ల మంచి బిజినెస్ జరగడంతో పాటు మంచి హైప్ కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయంటూ విశ్లేషకులు నమ్ముతున్నారు.

## శంకర్ - చరణ్ 15" లో సునీల్ రోల్ మామూలుగా ఉండదట..!




మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ప్రస్తుతం మన ఇండియన్ జేమ్స్ క్యామెరున్ తో ఇక భారీ పాన్ ఇండియా సినిమా చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. భారీ అంచనాలతో తెరకెక్కుతున్న ఈ సినిమా కూడా శంకర్ మార్క్ లోనే ఒక సాలిడ్ యాక్షన్ సోషల్ డ్రామా గా తెరకెక్కనుండగా ఈ సినిమాపై లేటెస్ట్ గా నటుడు సునీల్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చెయ్యడం మరింత ఆసక్తికరంగా మారింది. ఈ సినిమాలో తన రోల్ చరణ్ తో పక్కనే ట్రావెల్ అవుతుంది అని, తాను ఇప్పటి వరకు సినిమా కెరీర్ లో ఎప్పుడూ చెయ్యని ఒక హిలేరియోస్ రోల్ గా ఉంటుంది అని శంకర్ తనకి చాలా మంచి పాత్రని డిజైన్ చేసారని తెలిపాడు. అయితే శంకర్ సినిమాల్లో అన్ని ఎలిమెంట్స్ తో పాటుగా కామెడీ కూడా ఈ రేంజ్ లోనే ఉంటుంది. అలాగే హీరో పక్కన ఒక కమెడియన్ కి చాలా కీలక పాత్ర కూడా ఇస్తారు. మరి అలా ఈ సినిమాలో సునీల్ రోల్ ఎలా ఉంటుందో చూడాల్సిందే.

# మెగా బ్రదర్ మరో రిస్కీ ప్రయత్నం



మెగా బ్రదర్ నాగబాబు నటుడిగా ఎంట్రీ ఇచ్చి పెద్దగా సక్సెస్ లను దక్కించుకోలేక పోయాడు. అన్నయ్య చిరంజీవి మరియు తమ్ముడు పవన్ కళ్యాణ్ లు స్టార్ లుగా.. సూపర్ స్టార్ లుగా టాలీవుడ్ లో దూసుకు పోతున్న ఈ సమయంలో నాగబాబు మాత్రం నటుడిగా చిన్నా చితకా సినిమాలు చేసుకుంటూ.. బుల్లి తెరపై కనిపిస్తూ కెరీర్ లో ముందుకు సాగుతున్నాడు. ఫుల్ టైమ్ నటుడిగా ఆయన చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. పెద్ద సినిమాల్లో లేదా తనకు ఆప్తులు అయిన వారి సినిమాల్లో చిన్న చిన్న రోల్స్ చేస్తూ ఉన్న నాగబాబు నిర్మాణం పై మళ్లీ దృష్టి పెట్టారా అంటే ఔను అనే సమాధానం వినిపిస్తుంది. నాగబాబు నిర్మాతగా చాలా ఎదురు దెబ్బలు తిన్నాడు. ముఖ్యంగా నాగబాబు ఆరంజ్ సినిమా తో నిర్మాతగా డిజాస్టర్ ను చవి చూసి కోలుకోలేని దెబ్బ తిన్నాడు. ఆ సమయంలో పవన్ సాయం చేశాడు అనేది కూడా ప్రచారం. ఆరెంజ్ దెబ్బ తో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్న నాగబాబు చాలా కాలం తర్వాత నా పేరు సూర్య సినిమా తో నిర్మాతగా రీ ఎంట్రీ ఇచ్చే ప్రయత్నం చేశాడు. ఆ సినిమా నిర్మాణంలో చిన్న షేర్ తీసుకున్నాడు. కాని ఆ సినిమా కూడా తీవ్రంగా నిరాశ పరిచిన విషయం తెల్సిందే. మళ్లీ నాగబాబు నిర్మాణం గురించి పెద్దగా ఆలోచించిందే లేదు. తమ్ముడు పవన్ కాని.. అన్నయ్య చిరంజీవి కాని నాగబాబు అడిగితే డేట్లు ఇచ్చేందుకు రెడీగా ఉంటారు. నాగబాబు మాత్రం వారితో సినిమాలు చేయాలని భావించినట్లుగా లేదు. ఇప్పుడు తనయుడు వరుణ్ హీరోగా వరుస సినిమాలు చేస్తున్నాడు కనుక ఆయనతో నిర్మాతగా రీ ఎంట్రీ ఇవ్వాలనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. వరుణ్ తేజ్ ఇప్పటికే ప్రవీణ్ సత్తార్ దర్శకత్వంలో ఒక సినిమాను కన్ఫర్మ్ చేశాడు. ఎఫ్ 3 హడావిడి పూర్తి అయిన వెంటనే ప్రవీణ్ సత్తార్ మూవీ ప్రారంభం అవ్వబోతుంది. ఈ విషయాన్ని స్వయంగా వరుణ్ తేజ్ చెప్పుకొచ్చాడు. తమ కాంబోలో సినిమా ను అతి త్వరలో ప్రారంభించబోతున్నట్లుగా పేర్కొన్నాడు. ఆ సినిమాను బీవీఎస్ఎన్ ప్రసాద్ తో కలిసి నాగబాబు అంజనా ప్రొడక్షన్స్ బ్యానర్ లో నిర్మించబోతున్నాడట. యూఎస్ లో మెజార్టీ రోజుల షూటింగ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారట. కాస్త ఎక్కువ బడ్జెట్ తోనే సినిమా ఉండబోతుందని వరుణ్ తేజ్ క్లారిటీ ఇచ్చాడు. నాగబాబు భారీ బడ్జెట్ తో సినిమా అంటే ఖచ్చితంగా రిస్కీ అనే చర్చ జరుగుతోంది. వరుణ్ ఇప్పుడిప్పుడే కెరీర్ లో నిలదొక్కుకుంటున్నాడు. టాక్ తో సంబంధం లేకుండా భారీ వసూళ్లు రాబట్టగల స్టామినా ఇంకా వరుణ్ కు లేదు. కనుక నాగబాబు భారీ బడ్జెట్ అంటే కాస్త రిస్కీ అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరో నిర్మాతతో కలిసి కొంత షేర్ కనుక భారీ నష్టం ఉండక పోవచ్చు అనేది కొందరి అభిప్రాయం. మొత్తానికి నాగబాబు నిర్మాతగా మరో ప్రయత్నం ఎలాంటి ఫలితాన్ని ఇస్తుందో చూడాలి.

# కమల్ లో ఇంకా సీక్వెల్ ఆశలు చిగురించే ఉన్నాయా?





యూనివర్శిల్ స్టార్ కమల్ హాసన్ మరియు శంకర్ ల కాంబినేషన్ లో వచ్చిన భారతీయుడు ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో తెల్సిందే. సుదీర్ఘ కాలం తర్వాత భారతీయుడుకు సీక్వెల్ ను చేయాలనే ఆలోచన శంకర్ కు వచ్చింది. కమల్ కూడా చాలా ఆసక్తిగా సీక్వెల్ కోసం ఎదురు చూస్తున్నట్లుగా చెప్పడం.. చకచక లైకా ప్రొడక్షన్స్ వారు నిర్మాణం మొదలు పెట్టారు. కొన్ని కారణాల వల్ల సినిమా మధ్యలో ఆగిపోయిన విషయం తెల్సిందే. ఇండియన్ 2 సినిమా విషయంలో నిర్మాణ సంస్థ లైకా వారికి మరియు శంకర్ మధ్య చాలా పెద్ద వివాదం జరిగింది.. అది కాస్త కోర్టు వరకు వెళ్లి చాలా రాద్దాంతం జరిగింది. దాంతో శంకర్ ఖచ్చితంగా ఇండియన్ 2 సినిమా ను మళ్లీ మొదలు పెట్టే అవకాశాలు లేవని అంతా భావిస్తున్నారు. లైకా వారు కూడా చాలా సీరియస్ గానే శంకర్ పై ఉన్నారు. ఆయనతో మళ్లీ వర్క్ చేయడానికి ఆసక్తిగా ఉన్నట్లుగా లేరంటూ తమిళ మీడియాలో కథనాలు వచ్చాయి. సూపర్ హిట్ సీక్వెల్ దాదాపుగా అటకెక్కినట్లే అంటూ అంతా భావిస్తున్న సమయంలో కమల్ హాసన్ మాత్రం తనకు ఇంకా ఆశ ఉందని.. తన లో ఇండియన్ 2 గురించిన ఆశలు చిగురించే ఉన్నాయి అన్నట్లుగా అభిప్రాయం వ్యక్తం చేశాడు. తాజాగా ఆయన నటించిన విక్రమ్ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆ ప్రమోషన్స్ లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో కమల్ హాసన్ ఇండియన్ 2 గురించి మాట్లాడాడు. ఇండియన్ 2 సినిమా పూర్తిగా క్యాన్సిల్ అయినట్లుగా తాను భావించడం లేదని పేర్కొన్నాడు. మేకర్స్ మధ్య చర్చలు జరుగుతున్నాయి.. తర్వలోనే మళ్లీ సెట్స్ పైకి ఇండియన్ 2 వెళ్తుందనే నమ్మకంను ఆయన వ్యక్తం చేశాడు. మొదటి నుండి కూడా కమల్ ఇదే ఆశతో ఉన్నాడు. కాని లైకా వారు మరియు శంకర్ ల మధ్య అస్సలు రాజీ కుదిరే అవకాశాలు కనిపించడం లేదు. ఒక వేళ శంకర్ ససేమేరా అంటే అప్పుడు స్వయంగా కమల్ హాసన్ ప్రాజెక్ట్ ను పూర్తిగా తన చేతుల్లోకి తీసుకుంటాడేమో చూడాలి. ప్రస్తుతం విక్రమ్ పనులతో బిజీగా ఉన్న కమల్ హాసన్ ఆ తర్వాత ఇండియన్ 2 గురించి మరింత శ్రద్ద పెట్టే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మరో వైపు శంకర్ ప్రస్తుతం తెలుగు లో చరణ్ తో ఒక సినిమా ను చేస్తున్నాడు. చరణ్ సినిమా తర్వాత హిందీలో అపరిచితుడు చేయబోతున్నాడు. కనుక ఇండియన్ 2 గురించిన ఆలోచన శంకర్ కు ఉన్నట్లుగా అనిపించడం లేదు. చివరకు ఈ వ్యవహారం ఎటువైపు వెళ్తుందో చూడాలి.

# అర్జున్ రెడ్డి .. కబీర్ సింగ్ సీక్వెల్స్ ప్లాన్



విజయ్ దేవరకొండ- షాలిని పాండే జంటగా నటించిన అర్జున్ రెడ్డి టాలీవుడ్ లో సంచలన విజయం సాధించి బాలీవుడ్ లో కబీర్ సింగ్ పేరుతో రీమేకై అక్కడా బంపర్ హిట్ కొట్టిన సంగతి తెలిసిందే. ఇక్కడ విజయ్ దేవరకొండకు అక్కడ షాహిద్ కి అమాంతం మైలేజ్ ని పెంచిన సినిమాలివి. కథానాయికలకు కూడా గొప్ప పేరు వచ్చింది. కెరీర్ పరంగా ఎదురేలేని స్థాయికి ఎదిగేస్తున్నారు. షాలిని ప్రస్తుతం పలు క్రేజీ బాలీవుడ్ చిత్రాల్లో నటిస్తుండగా కియరా సౌత్ నార్త్ రెండు చోట్లా బిజీగా ఉంది. ఇకపోతే గొప్ప విజయాల నేపథ్యంలో అర్జున్ రెడ్డి సీక్వెల్ కథ రెడీ అవుతోందా? కబీర్ సింగ్ సీక్వెల్ ని తెరకెక్కించే ప్రయత్నాలు సాగుతున్నాయా? అంటూ అభిమానుల్లో ఒకటే ఉత్కంఠ నెలకొంది. తాజాగా భూషణ్ కుమార్ -మురాద్ ఖేతానీ కాంబో రూపొందించిన హారర్ కామెడీ భూల్ భూలయా 2 విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంటున్న సంగతి తెలిసిందే. కార్తీక్ ఆర్యన్ - కియరా ప్రధాన పాత్రల్లో అనీస్ బాజ్మీ దర్శకత్వం వహించిన భూల్ భూలయ్యా 2 ఇప్పటికే 60కోట్లు వసూలు చేసింది. 2010 బ్లాక్ బస్టర్ కబీర్ సింగ్ తర్వాత టీసిరీస్ వారికి ఇది రెండవ పెద్ద విజయం. ఓ ఇంటర్వ్యూలో నిర్మాతల ద్వయం కబీర్ సింగ్ ను కూడా ఫ్రాంచైజీగా మార్చాలని చూస్తున్నట్లు ధృవీకరించారు. ఫ్రాంచైజీగా అభివృద్ధి చేయాలని భావించే ప్రాజెక్ట్ ల గురించి భూషణ్- మురాద్ జోడీని అడిగినప్పుడు.. భూషణ్ కుమార్ నవ్వుతూ.. "నేను అనుకుంటున్నది చెబుతాను.. మా చిత్రం కబీర్ సింగ్ ఖచ్చితంగా ఫ్రాంచైజీగా మారుతుంది. ఇది ఐకానిక్ క్యారెక్టర్ ..రెండవ భాగంలో తీసుకోవచ్చు'' అని అన్నారు. మురాద్ ఖేతానీ దానికి కొనసాగింపుగా మాట్లాడుతూ.. ''అవును.. ఆ పాత్ర చాలా ప్రజాదరణ పొందింది. అతని కోసం ఒక కథ గురించి ఆలోచించాలి'' అని అంగీకరించారు. మురాద్ తన నిర్మాత భూషణ్ కుమార్ త్వరలో ఆషికి మూడవ భాగాన్ని నిర్మించడానికి సన్నాహకాల్లో ఉన్నారు. భూల్ భూలయ్యా2 విజయంతో పార్ట్ 3 తెరకెక్కిస్తున్నారా? అని ప్రశ్నించగా.. "మేము ఖచ్చితంగా భూల్ భులయ్యా ఫ్రాంచైజీని ముందుకు తీసుకువెళుతున్నాము. మునుముందు తగినంత స్కోప్ ఉంది. మేము సరైన సమయంలో మరిన్ని వివరాలను ప్రకటిస్తాము'' అని ఇద్దరూ సమాధానం ఇచ్చారు. భూషణ్- మురాద్ తమ తదుపరి చిత్రం 'యానిమల్' గురించి సంతోషంగా ఉన్నారు. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్న యానిమల్ పెద్ద స్క్రీన్ వినోదానికి సరైన కాన్సెప్ట్ అని భూషణ్ హామీ ఇచ్చారు. "ఇది చాలా ఆసక్తికరమైన స్క్రిప్ట్ .. హీరోయిజం.. సంగీతం.. ఎంట్రీ.. ఇంటర్వెల్ బ్లాక్.. ఫాదర్ ఎమోషన్.. మదర్ ఎమోషన్.. స్కేల్ .. యాక్షన్ వంటివి పెద్ద స్క్రీన్ లలో చూసేవారికి సంబంధించిన అన్ని ఎలిమెంట్ లను కలిగి ఉన్న స్క్రిప్ట్ ఇది. సందీప్ రెడ్డి వంగా దక్షిణాది నుండి వచ్చినందున హిందీ మాట్లాడే ప్రేక్షకుల సెన్సిబిలిటీని అర్థం చేసుకున్నాడు. నిజానికి వారి సెన్సిబిలిటీ వేము 1970లు.. 80లలో తీసిన సినిమాల తరహాలోనే ఉంది. సౌత్ ఇండస్ట్రీ కేవలం ఆ చిత్రాలను రీప్యాక్ చేసి వాటిని పెద్ద ఎత్తున రూపొందిస్తోంది. మేము ఇక్కడ చేయడం లేదు'' అని అతను చెప్పాడు. యానిమల్ లో రణబీర్ కపూర్- అనిల్ కపూర్- రష్మిక మందన్న- బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989